# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం | 09 డిసెంబరు 2023 | పేజీలు 12


సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేద్దాం...

## వచ్చేది టిడిపినే

జేసీ అస్మిత్ రెడ్డి



కార్యకర్తలతో సమావేశం

యాడికి, మేజర్ న్యూస్ : సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేద్దామని వచ్చేది టిడిపి పార్టీ అని తాడిపత్రి తెలుగుదేశం ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో వివిధ వార్డులకు సంబంధించిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఇందులో వార్డులోని సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని ప్రతి ఒక్క కార్యకర్త ముందుండాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సవా గోపాల్ రెడ్డి, రాజప్ప నాయుడు, శేఖర్ నాయుడు, తాంద్రవిక్రమ్ మదరాజు బొట్టు శేఖరు, ఏపీ ఫైబర్ టెక్నీషియన్ అలవకుండా చంద్ర, చందు తదితరులు పాల్గొన్నారు.


సమన్వయంతో విధులు నిర్వర్తిస్తే **న్యాయం జరుగుతుంది** - ఆర్‌డిఓ రమేష్ రెడ్డి 06

గ్రామపంచాయతీలకు **సర్పంచులే మూల స్తంభాలు** 08

**అంబేద్కర్ భవనంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్** 08






### బెలుగుప్పలో శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ విఘ్నేశ్వర దేవస్థానంలో శుక్రవారం కార్తీక దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ విఘ్నేశ్వర దేవాలయం నందు కార్తీక దామోదర్ వ్రతము మరియు కార్తీక దీపోత్సవం సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని దేవాలయం ఆవరణంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్తీకదీపల వెలుతురులో శ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకోవడం జరిగింది. దేవాలయం ఆవరణంలో భక్తులతో కిటికీటలాడింది. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు నిబంధనలు పాటించండి...

## ఇంటికి క్షేమంగా చేరుకోండి

అవగాహన ర్యాలీలో డిటిసి వీర్రాజు



రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డిటిసి వీర్రాజు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించి... ఇంటికి క్షేమంగా చేరుకోవాలని డిటిసి వీర్రాజు సూచించారు. శుక్రవారం నగరంలో రవాణాశాఖ, పోలీసు శాఖ అధికారులు, కెఎస్ఎన్ విద్యార్థులు, కార్డ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత ఈ ర్యాలీని డిటిసి వీర్రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిటిసి వీర్రాజు, డిఎస్పీ మునిరాజా మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతి నెల 35 మంది మరణిస్తున్నారన్నారు. 80 మంది వరకు గాయాల పాలవుతున్నారని తెలిపారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం లేదా హెల్మెట్ ధరించకపోవడం, మితిమీరిన వేగం, మైనర్లు డ్రైవ్ చేయడం, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేవారు నియమాలు పాటిస్తూ, క్షేమంగా ఇంటికి చేరాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సురేష్ నాయుడు, డి.ఎస్.పి మునిరాజా, ఎంవీఐలు, ఏఎంవీఐలు, పోలీస్ శాఖ అధికారులు, కేజీఎన్ డిగ్రీ కళాశాల, కార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


**తహశీల్దార్ కార్యాలయం శిథిలం..** 05

**జిల్లాలో పోలీస్ స్పోర్ట్స్, గేమ్ మీట్ ప్రారంభం** 05




మైనింగ్ అనుమతి వద్దని అధికారులకు తెలుపుతున్న గ్రామస్తులు

## మైన్స్‌కు అనుమతిస్తే ఊరు వల్ల కాడవుతుంది

**మా గ్రామానికి వద్దు ఇక్కడి నుంచి వెళ్లిపోండి...**
**ప్రజాభిప్రాయ సేకరణలో చందన గ్రామస్తులు**

యాడికి, మేజర్ న్యూస్ : మా గ్రామానికి మైన్స్ కంపెనీ వారు ఇలాంటి అభివృద్ధి చేయొద్దని మాకు ఎలాంటి మైన్స్ అనుమతి ఇవ్వవద్దని అధికారులకు గ్రామస్తులు ఒకే మాటపై నిలిచారు. శుక్రవారం మండల పరిధిలోని చందన గ్రామం వద్ద ఉన్న 728 సర్వే నంబర్లు సాలిన డాల్మెట్ రాయి త్రవ్వకాల కోసం ప్రభుత్వ అనుమతి మురళీకృష్ణ స్టోన్ ఫ్రెషర్ వారు దరఖాస్తు చేసుకున్నారు. పది హెక్టార్లు బి ఎస్ ఎస్ మినరల్ 9 165 హెక్టార్లో దరఖాస్తు చేసుకోగా అందుకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పర్యావరణ కాలుష్య నివారణ గ్రామస్తుల ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఇందులో కాలుష్య నివారణ చైర్మన్ ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మీ సమస్యలు ఏవైనా ఉంటే మాకు తెలపాలని అధికారులు ప్రజలకు తెలిపారు. ప్రజలు ముందుకు వచ్చి మాకు మైనింగ్ మా ఊర్లో వద్దని ఊరు వల్లకాడవుతుందని


03




శ్రీ సీతారాముల స్వామి ప్రతిష్ఠ

### ఘనంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠ

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద పేట గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వేద పండితుల మంత్రాచారాల నడుమ శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం నుంచి అభిషేకాలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆలయం వద్దా నాగ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేశారు భక్తులు స్వామివారిని దర్శించుకుని సమర్పించి భక్తి చాటుకున్నారు.



నాగ ప్రతిష్ఠ

### గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు నందు నూత నంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనంను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు.


07

## పంట నష్ట పరిహారం అందించాలి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** :మండల ఎమ్మార్వో ఆఫీస్ లోఆఫీసులో మరియు ఏవో అగ్రికల్చర్ ఆఫీసులో బుక్కరాయసముద్రం మండలం రైతు సంఘం ఆధ్వర్యంలో మెమరాండం ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లాలో వర్షాభావం వల్ల మొత్తం పంటలన్నీ కూడా ఎండిపోవడం జరిగిందని, ప్రభుత్వం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని పంట పెట్టి నష్టపోయిన రైతులకు ఎకరాక 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులు ఆదుకొని నష్టపరిహారం వారికే ఇవ్వాలని బ్యాంకుల్లో ఉన్నటువంటి రైతుల రుణాలను మాఫీ చేయాలని కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోట సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి, మండల రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట కొండ డి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ సంజీవరెడ్డి ,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పుల్లయ్య సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గండికోట శ్రీనివాస్ బాబు జన్మదిన వేడుకలు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్**: నగరంలోని శ్రీనివాస్ నగర్లో అనంత రియల్ ఎస్టేట్ ఇన్ ఫ్రా ఆఫీస్ నందు ఆ సంస్థ చైర్మన్ గండికోట శ్రీనివాస్ బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన మిత్రబృందం పామరాయి సునీల్ కుమార్, డొక్కా శ్రీధర్, మదిరేపల్లి శీనా, ముత్త రామాంజనేయులు, ముత్తా లలిత పుష్ప గుజ్జాల అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



## ఇద్దరు వ్యక్తులను వేర్వేరుగా సి.ఐ లు ఇబ్బంది పెట్టినట్లు వచ్చిన వార్తలపై తక్షణమే స్పందించిన జిల్లా ఎస్పీ

**తాడిపత్రి అర్బన్,బుక్కరాయ సముద్రం సి.ఐ లు వీ.ఆర్ కు తెస్తూ ఎస్పీ ఉత్తర్వులు**

సమగ్ర విచారణ కోసం అదనపు ఎస్పీ నియామకం

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్** : జిల్లాలో ఇద్దరు సి.ఐలను వీ.ఆర్ కు తెస్తూ జిల్లా ఎస్పీ కెకేఎన్ అన్బురాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. తాడిపత్రి అర్బన్ సి.ఐ హమీద్ ఖాన్ పై మీడియా, సోషల్ మీడియాలలో వైరల్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం కూడా బుక్కరాయ సముద్రం సి.ఐ నాగార్జునరెడ్డి తనను కొట్టినట్లు బొమ్మలాటపల్లికి చెందిన మహానందరెడ్డి చేసిన వాయిస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించారు. ఈ ఇద్దరు సి.ఐ లను వీ.ఆర్ కు తీసుకొచ్చారు. తాడిపత్రి ఘటన తరహానే బుక్కరాయ సముద్రం ఘటనపై కూడా సమగ్ర విచారణ చేసేందుకు జిల్లా అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డిని నియమించారు. ఆ నివేదికలు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

## బెలుగుప్పలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : స్థానిక ఎంపీడీవో ఆవరణంలో మండల సమాఖ్య సభ్యులు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా స్థానిక విద్యాధికారి హరికృష్ణ, మల్లారెడ్డిహాజరు కావ డం జరిగింది అనంతరం మాట్లాడుతూ వికలాం గులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని వికలాంగుల తలు చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరో హించగలరన్నారు. ఈ సమావేశమునకు ఆర్డిటి సిబ్బంది హెచ్ఆర్ డిపార్ట్మెంట్ రామాంజనేయులు, ధనలక్ష్మి పాల్గొనడం జరిగింది. వివిధ మండల సమాఖ్య సభ్యులు విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంపీడీవో ఆఫీస్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ వేడుకను ఒక పండుగల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, జిల్లా అధ్యక్షులు వసంత కుమార్ మాట్లాడుతూ రాబోవు రోజులలో మనము చట్టసభల్లో అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వ అధికారులతో చర్చిస్తామని, 2016 వికలాంగుల హక్కుల చట్టం అమలు అయ్యేలా ప్రభుత్వాలను కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వికలాంగులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**తాడిపత్రి మేజర్ న్యూస్**: పట్టణంలోని గానుగ వీధిలో గురుస్వామి ఆధ్వర్యంలో 18 మెట్ల పడిపూజ శుక్రవారం ఘనంగా జరిగింది. పట్టణానికి చెందిన పల్లా రంగ నిర్వహించిన పడిపూజకు అయ్యప్ప స్వాములు, భవాని స్వాములు, శివ స్వాములు, ఆంజనేయ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వామి స్మరిస్తూ భజన కీర్తనలతో పూజ అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.



## తాడిపత్రిలో 10 రోజుల కిందట ఇంట్లో ప్రవేశించి భార్యాభర్తలపై కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

- బంగారు గొలుసు లాక్కెళ్లేందుకు చేసిన ప్రయత్నం విఫలం
- అరెస్టయిన ఇతను పాత నేరస్తుడు... ఇదివరకే రెండు కేసుల్లో నిందితుడు
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో మీడియాకు వివరాలు వెల్లడించిన తాడిపత్రి పోలీసులు



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్** : అరెస్టు చేసిన నిందితుడి వివరాలు : అల్లు సతీష్ నాయుడు, వయస్సు 23 సం, గుడిపాడు గ్రామం, యాడికి మండలం. (ప్రస్తుతం కక్కలపల్లి కాలనీ అనంతపురంలో ఉంటున్నాడు. **స్వాధీనం చేసుకున్నవి** : నేరానికి ఉపయోగించిన కత్తి గత నెల 29 వ తేదీన భార్యాభర్తలపై కత్తితో దాడి చేసి... పరారయ్యారు.

తాడిపత్రి పట్టణంలోని కాలువ గడ్డ వీధిలో నివాసముంటున్న అంకిరెడ్డి రమాదేవి, అంకిరెడ్డి వెంకటరామి రెడ్డి లు భార్య భర్తలు. వీరి ఇరువురు 29-11-2023 వ తేది ఉదయం అనంతపురంలో జరిగే ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఆసందర్భంగా అల్లు సతీష్ నాయుడు ఆ ఇంట్లో ప్రవేశించి అంకిరెడ్డి రమాదేవి మెడలో ధరించిన బంగారు గొలుసు లాక్కెళ్లే ప్రయత్నం చేశాడు. వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోశాడు. ఆమె అరుపులు వినిన భర్త అంకిరెడ్డి వెంకట్రామిరెడ్డి అడ్డురాగా అతనిపై కూడా దాడి చేసి పరారయ్యాడు. గొలుసు లాక్కెళ్లే ప్రయత్నం విఫలమయ్యింది. ఎలాంటి ఆభరణాలు తస్కరించలేదు.

**అరెస్ట్ నేపథ్యం** : ఈ ఘటనను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సీరియస్ గా తీసుకుని వెంటనే ఛేదించాలని ఆదేశించారు. తాడిపత్రి సబ్-డివిజనల్ పోలీసు అధికారి గంగయ్య పర్యవేక్షణ లో తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ సీ ఐ హమీద్ ఖాన్ మరియు ఎస్ ఐ ధరణి బాబు, సిబ్బంది షేక్షావలి, జనార్ధన్ రెడ్డి బృందంగా ఏర్పడ్డారు. పక్కా రాబడిన సమాచారంతో సాయి తేజ సినిమా హాలు సమీపంలో ఉన్న అల్లు సతీష్ నాయుడిని ఈ పోలీసు బృందం అరెస్టు చేసింది.

**ఇతను పాత నేరస్తుడు** : 2020 వ సం, మార్చి నెలలో తాడిపత్రి టౌన్ నంద్యాల రోడ్డు లోని యాక్సిస్ బ్యాంకు ఏ టీ ఎం లో దూరి ఏ టీ ఎం పగులగొట్టి డబ్బులు దొంగతనం చేసే ప్రయత్నమూ చేయగా అప్పుడు పోలిస్ వారు పట్టుకుని జైలు కి పంపారు.

ఇదే సంవత్సరం లో యాడికి గ్రామంలో బేకరి షాప్ పగలగొట్టె ప్రయత్నమూ చేయగా అప్పుడు పోలిస్ వారు పట్టుకుని జైలుకి పంపారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అనంత సంకల్పం మెటీరియల్ తయారు చేయాలి : డిఈఓ నాగరాజు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : నగరంలోని ఉపాధ్యాయ భవనంలో శుక్రవారం అనంత సంకల్పం మెటీరియల్ తయారు పై సబ్జెక్టు హెచ్ఎంలు టీచర్లకు ఒకరోజు వర్క్ షాపు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఇఓ వి.నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో అందరు విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా అనంత సంకల్పం మెటీరియల్ ను తయారు చేయాలని సూచించారు. చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెటీరియల్స్ వారికి ఉపయోగపడేలా తయారు చేయాలన్నారు. ప్రస్తుతం అన్ని స్కూల్సో సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేశామన్నారు. అందువలన 100% ఉత్తీర్ణత సాధించడానికి అందరూ కృషి చేయాలన్నారు. త్వరగా మెటీరియల్ తయారు చేసి వెంటనే పాఠశాలలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందరోజుల అనంత సంకల్పాన్ని షెడ్యూల్ ప్రకారంగా హెచ్ఎం, టీచర్లు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ షెడ్యూలు ఈనెల 11వ తేదీ నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి కృష్ణయ్య, పరీక్షలు విభాగం ఏసి గోవింద నాయక్, డీసీఈబీ సెక్రెటరీ పురుషోత్తం బాబు, హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన వైసీపీ నాయకులు

**యాడికి, మేజర్ న్యూస్** : స్థానిక చౌడమ్మ కాలనీలోని బలరాముడు అనే వ్యక్తి ఇంటికి శుక్రవారం వైసీపీ మండల కన్వీనర్ కాసా చంద్రమోహన్, అవుకు నాగరాజు, రామ్మోహన్, తిరుపతి నాయకులు గృహప్రవేశానికి హాజరయ్యారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## పాతకొత్తచెరువులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలంలోని పాత కొత్తచెరువు గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రామలింగయ్య మాజీ చేపల సొసైటీ సంఘం సర్పంచ్, వడ్డే సుధాకర్, వెంకటేష్, చంద్ర మాజీ డీలర్, మురళి, చాగంటి గోవిందరాజులు, జానకి, రాధా, నారాయణ, ఉమా నాయక్, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బంది పెట్టకండి

**అనంతపురం, మేజర్ న్యూస్** : గుంతకల్లు నియోజవర్గం పామిడి పట్టణంలో అగ్రికల్చర్ అధికారి లీనా వసుంధర ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ వెంకటరాముడు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో రైతులకు సంబంధించిన లాభాల గురించి పూర్తిగా తెలియజేయడమే గాక ప్రస్తుతము 2023 24 సంబంధించి ఈక్లా బుకింగ్ జరుగుతున్నది ప్రతి ఒక రైతు జి క్లబ్ బుకింగ్ చేయించుకుంటే మీకు చాలా ఉపయోగపడుతుంది ఏది ఏమైనా ప్రతి ఒక్క రైతు అధికారులతో రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి రైతులకు ఉపయోగపడే సమాచారం తెలుసుకుంటే మీకే చాలా లాభాదాయకరంగా పంటలు తీసుకోవచ్చు అన్నారు త్వరలో భారత్ సంకల్పయాత్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఉపయోగపడే పనుల గురించి పూర్తి తెలియజేశారు. రైతు భరోసా సిబ్బంది మరియు ఎంఈవో, శ్రీనివాసరావు, సావిత్రమ్మ వాలంటీర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండలంలోని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రామచంద్ర అధ్యక్షతన ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఈఓఆర్ డి మాధవ రెడ్డి పాల్గొని కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డిసెంబర్ 15వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదట రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి ఆడదాం ఆంధ్ర అనే పేరుతో క్రీడ పోటీలు ప్రారంభిస్తున్నర ని ఈ పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ 15న ప్రారంభిస్తారని, అదే రోజు రాష్ట్రమంతా ఈ క్రీడా పోటీలు జరుగుతాయని ఈ క్రీడా పోటీలు రాష్ట్రమంతా రెండు నెలల పాటు నిర్వహిస్తారని తెలిపారు పురుషులు మహిళలు 15 సంవత్సరాలు పైబడి ఉన్నవారు మీ సమీపంలో ఉన్న గ్రామ సచివాలయంలో పేరు నమోదు చేసుకుని పాల్గొనవచ్చునని, ఆంధ్రప్రదేశ్ చెందినవారై ఉండాలని ఈ పోటీల్లో (క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ డబుల్స్) ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని గెలుపొందిన వారికి నియోజవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రైజ్ మనీ(12 కోట్లు) మరియు మరెన్నో ఉత్తేజ కరమైన బహుమతులు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీరాములు, జగదీష్, ఉమాశ్రీ, గోపాల్, ఎర్రి స్వామి, రవి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరత్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

**- మండల హౌసింగ్ ఏఈ శివారెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ ఇంటి నిర్మాణాలు త్వర త్వరగా నిర్మించుకోవాలని హౌసింగ్ ఏఈ శివారెడ్డి తెలిపారు. మండలంలోని మొత్తం 1705 ఇండ్లు మంజూరయ్యాయని ఇప్పటికే 926 ఇంటి నిర్మాణాలు చేపట్టారని 454 ఇంటి నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయని వీటిని త్వరగా నిర్మించుకోవాలని వెలుగు సంఘం ద్వారా 35,000 రుణం తీసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వమే వడ్డీ జమ చేస్తుందని గ్రామ సచివాల ఇంజనీర్లు లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్ ని అప్డేట్ చేయించుకుంటే ప్రభుత్వం వడ్డీ జమ చేస్తుందని తెలిపారు. అంతేగాక ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఆర్డిటి వారు 50వేల వరకు సాయం అందజేస్తారని అలాంటివారు 58 మంది ఉన్నారన్నారు. వివిధ దశలోన్న ఇంటి నిర్మాణాలు ఫిబ్రవరి 16న మెగా కంప్లెషన్ డ్రైవ్ లో భాగంగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి సిమెంట్, స్టీలు, సిమెంట్ ఇటుకలు, అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకొని పూర్తి చేసుకోవాలని ఏజెన్సీ ద్వారా స్లాబ్ సెంట్రింగ్ కూడా సమకూరుస్తామని ఇల్లు ను నిర్మించుకున్న వారికి త్వర త్వరగా బిల్లులు కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర పాల్గొన్నారు.

# మైన్స్‌కు అనుమతిస్తే ఊరు వల్ల కాడవుతుంది

**మొదటి పేజీ తరువాయి**

ఊరులో మైనింగ్ ఇవ్వడం వల్ల గ్రామంలో పశువులు, గొర్రెలు వంటి మూగజీవాలకు పశువుల మీదే కాక మైనింగ్ చేసినప్పుడు ప్రమాదాలకు గురవుతున్నాయని వారు తెలిపారు. కొత్తగా మైనింగ్ ఇవ్వద్దని గతంలో ఇచ్చిన మైనింగ్ వారే గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని కనీసం రోడ్డు కూడా వేయలేదని రూ.కోట్ల కోట్లు దండుకున్నారే తప్ప గ్రామానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అంతేకాక ఈ మైనింగ్ కు అనుమతి ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటపోతున్నాయని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ప్రజలు ఒక్కొక్కరుగా వచ్చి ఈ విధాలుగా అనుమతులు ఇవ్వద్దు అని అధికారులకు తెలిపారు. ఎన్జీవోలు ఉన్న వేస్ట్ అని అంతేకాక గ్రామస్తుల నిర్ణయం మేరకే నడుచుకోవాలని అధికారులు తెలిపారు. అనంతం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నిర్ణయం మేరకే అనుమతులు ఉంటాయని ఎట్టి పరిస్థితుల్లోనూ మేము మీ నిర్ణయాన్ని తప్పు పట్టమన్నారు. ఏదైనా ఉంటే చందన గ్రామస్తులు రాతపూర్వకంగా ఇవ్వాలని ఆర్డిఓ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలమ్మ , ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, సిఐ శంకర్ రెడ్డి తోపాటు చంద్ర, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీడీవో విజయభాస్కర్ కుమారుడి వివాహంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** అనంతపురంలోని ఎస్జీఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన గార్లదిన్నె ఎంపీడీవో విజయ్ భాస్కర్ కుమారుడు వివాహ మహోత్సవానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్ నారాయణ, కొంచెం రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ రెసిడెంట్ వైద్యుల నియామకానికి దరఖాస్తు చేసుకోండి

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో సీనియర్ రెసిడెంట్ వైద్యుల నియామకానికి దరఖాస్తులను కోరుతున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 12వ తేదీ వరకు జిల్లా వెబ్సైట్ లో దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 13వ తేదీ నుంచి వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా నియామకాలను చేపడతామని ఆయన తెలియజేశారు. పోస్టులు అభ్యర్థుల విద్యార్హత తదితర అంశాలను జిల్లా వెబ్సైట్లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఉమాదేవి మృతి పార్టీకి తీరని లోటు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ శివరామిరెడ్డి భార్య అనారోగ్యంతో మరణించడం జరిగినది విషయం తెలుసుకున్న ప్రజానాయకుడు కత్తిరిమల చెన్నకేశవరెడ్డి కొల్లగొండ్ల గ్రామంలో ఉమాదేవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కత్తిరిమల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ పార్టీ అధికారంలోకి రావడం కోసం కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ గుంతకల్లు ఆదోని మంత్రాలయం ఉరవకొండ నియోజకవర్గంలో ఉమాదేవికి తెలియని కుటుంబం ఉండదు. ఎందుకంటే ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మన నియోజకవర్గాలతో పాటు రాష్ట్రం బాగుపడుతుంది అనే విధంగా భర్త శివరామిరెడ్డి లేకున్న సమయంలో ప్రతి ఒక్కరికి పెళ్లిళ్లకు వివిధ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొనేది, ఇలాంటి వ్యక్తి మరణించింది అంటే నమ్మలేకపోతున్నారు, ఏది ఏమైనా ఉమాదేవి పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు సంతాపం ప్రకటించారు.



### స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన

# ప్రతి పంటకు నష్టపరిహారం ఇవ్వాలి

**- ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున, సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్**



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అధారంగా నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున, సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఈశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం ఇవ్వాలని, వాస్తవంగా సాగులో ఉన్న రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. బ్యాంకు రైతుల అప్పులు మాఫీ చేయాలి ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ కంది పత్తి ఆముదం జొన్న మొక్కజొన్న తదితర పంటలు పూర్తిగా నష్టపోయాయి, జిల్లాలోని మొత్తం 31 మండలాలకు గాను 28 మండలాలను కరువు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 31న ప్రకటించింది పంట నష్ట పరిహారం అంచనాల కోసం ఈ నెల 14న జీవో నెంబర్ 5 విడుదల చేసింది అందులో నిబంధనలు రైతులకు ఉపశమనం కలిగించే విధంగా లేకపోగా తీవ్ర నష్టం చేశాయి అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన సమయంలో 33 శాతం పైగా పంటలు పంట నష్టం జరిగి ఉండాలని గరిష్టంగా రెండు హెక్టార్లు మాత్రమే పరిహారం ఇవ్వాలని వేరుశనగ పత్తి పంటలకు పెట్టుబడి ఖర్చు ఎకరాకు 45000 అవుతుండగా ప్రస్తుత నిబంధనల వల్ల ఎకరాకు 6800 మాత్రమే అందుతుంది. అలాగే ఇతర పంటల పరిహారం ఇచ్చే పరిస్థితి కూడా రైతులకు ఆదుకునే విధంగా లేదు పంటలు పంటలు సాగుకు బ్యాంకులో పెట్టుబడి రుణం ఇవ్వడానికి నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. వలసలు నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని 600 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. పంటలు సాగుచేసిన కౌలు రైతులకు పంట నష్ట పరిహారం అందివ్వాలని రైతుల బ్యాంకులో అప్పును మాఫీ చేయాలని కోరుతున్నామన్నారు. అలాగే నష్టపోయిన ప్రతి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం ఇవ్వాలని, పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు గరిష్టంగా 50,000 వేలు10 ఎకరాలకు ఇవ్వాలని, వర్షాభావం వల్ల విత్తనం కూడా వెయ్యలేని రైతులకు ఎకరాకు 30000 ఇవ్వాలన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని, వలసలు నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని, 600 వేతనం ఇవ్వాలని, పట్టణాల్లో ఉపాధి హామీ పనులు పెట్టాలన్నారు. రైతుల బ్యాంక్ అప్పులు మాఫీ చేయాలని, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక కుటుంబాల విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, రెవిన్యూ గ్రామాలలో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు, కౌలు రైతులకు 10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలన్నారు. పై డిమాండ్లను పరిష్కరించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

### కనేకల్ మండలంలో

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు శాంతరాజ్ మాట్లాడుతూ కనేకల్ మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థుల అందరితో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరకు వెళ్లి శాంతియుతంగా విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మండలంలో డిగ్రీ కళాశాల రావడం మరి ప్రభుత్వానికి పోలీసు అధికారులకు ఇష్టం లేనట్టుంది డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమ ఉధృతం చేస్తామే తప్ప ఎటువంటి పరిస్థితుల్లో కూడా వెనకడుగు వేసే పరిస్థితి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అదేవిధంగా కనేకల్ మండల వ్యాప్తంగా గ్రామలి విద్యార్థిని విద్యార్థులు చదువుకోవాలంటే ఉరవకొండ, రాయదుర్గం లేదా అనంతపురం జిల్లాకు వెళ్లి చదువుకోవాలి, అదేవిధంగా ఉరవకొండకు వెళ్లిన 30 కిలోమీటర్లు, రాయదుర్గం కు వెళ్లిన 30 కిలోమీటర్లు, కళ్యాణదుర్గంకి వెళ్ళిన 40 కిలోమీటర్లు వెళ్లి చదువుకోవాల్సినటువంటి విద్యార్థిని విద్యార్థులు బస్సు పాసులు కట్టలేక గ్రామస్థాయిలో ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు జిల్లాకు నియోజకవర్గాలకు వెళ్లలేక అర్ధాంతరంగా మధ్యలోనే తల్లిదండ్రులు చదువులు మానిపిస్తూ చిన్న వయసులోనే ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారు. విద్యార్థినిల విద్య మరింత బలోపేతం కావాలంటే ఖచ్చితంగా కనేకల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలి లేదంటే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తూ దశలవారీగా విద్యార్థులందరికీ కలుపుకొని ఉద్యమాలు చేపట్టడానికి శ్రీకారం చుడతామని విద్యాశాఖ అధికారులకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, యాకోబ్, రమేష్, ప్రదీప్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### స్వామియే శరణం అయ్యప్ప

# ఘనంగా గ్రామోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్ :** స్వామియే శరణమయ్యప్ప అంటూ అంటూ ఘనంగా గ్రామసభ నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేక పూజలు హోమ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులంతా శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఒక ప్రత్యేకమైన రథంలో ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. పలు స్కూల్ విద్యార్థులు దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు.





# 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై అవగాహన

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శుక్రవారం శెట్టూరు ఎంపిడిఓ ఆఫీస్ నందు ఎంపిడిఓ, ఎంఇఓ ల అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు మరియు పిడి మరియు పిఇటిలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు పిడి మరియు పిఇటిలు పాల్గొనడం జరిగింది.



## రేపు తెహారికె పైజానే ఉమర్ ఫారుక్

### 14 వ వార్షిక సున్ని ఇజ్‌తెమా

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్స్, న్యూ టౌన్ అనంతపురము నందు తెహారిక్ పైజానే ఉమర్ ఫారుక్ వారు నిర్వహించు 14 వ వార్షిక సున్ని ఇజ్ తెమా మధ్యాహ్నం 2 రెండు గంటల నుంచి ప్రారంభమగును. ఈ ఇజ్ తెమా లో ప్రసంగించడానికి భూసావల్ నుండి సయ్యద్ అబ్దుల్ హబీబ్ సాహెబ్, కర్ణాటక నుంచి నాసిర్ రజాఖాన్ ముఖ్య అతిధులుగా విచ్చేయుచున్నారు. మరియు ఈ సంవత్సరం ప్రత్యకంగా ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మరియు సాహాబాల పవిత్ర కేశాలు మరియు వారు ధరించిన దుస్తులు ప్రజల సంధ్యనార్థం ఉంచుతున్నారని మరియు ఇజ్ తెమా కి వచ్చు వారి కొరకు వజూ ఖానా, టాయిలెట్స్, మహిళల కొరకు పరద సౌకర్యము మరియు రాత్రి అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేసిన కనుక ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా తెహారీక్ అధ్యక్షులు హాజరత్ హసన్ రజాఖాద్రీ వారు కోరారు.

ఈ కార్యాక్రమములో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు వలి, కార్పొరేటర్ జనబలం బాబా, రిటైడ్ ఎ.ఎస్.పి రజాక్,జాకీర్, జీలాన్, ఫిరోజ్, జే మ్ బాషా, శౌకత్ ఖాన్, నిజాం,షబ్బీర్, మసూద్ , నూర్, జిలాన్ ఖాన్, సాదిక్,ఇమామ్, అంజూ ఖాన్, నిసార్ నజీర్, షర్మస్, ఇస్మాయిల్, ఫక్రు,మస్జీద్ ముతవల్లి ఫరీదుద్దీన్, సెక్రటరి పర్వీష్,ట్రెజరర్ షబ్బీర్ అహమ్మద్, హాబీబ్, డాక్టర్. షఫీ,ఆరీఫ్, అబ్దుల్ సమీ, చాంద్ బాషా, మహబూబ్ భాష, హుస్సేన్, శౌకత్,మరియు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవికి అంతిమ వీడ్కోలు

### అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు... కన్నీటి పర్యంతమైన ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శాసనమండలి సభ్యులు వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవి కి ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం అంతిమ వీడ్కోలు పలికారు. కొనకొండ్ల గ్రామంలో అశ్రునయనాల మధ్య ఆమె పార్తివదేహానికి అంత్యక్రియలు జరుపగా శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి, ఆయన తనయుడు వై భీమిరెడ్డి, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. అంతిమంగా ఉమాదేవి భౌతిక కాయాన్ని చూసుకొని కన్నీటి సుడులు వదిలారు. గురువారం ఉదయం హైదరాబాదు ప్రైవేట్ ఆసుపత్రిలో ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం విధితమే. అదే రోజు రాత్రి 8.30 గంటలకు ఆమె భౌతికకాయాన్ని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తమ స్వగృహానికి చేర్చారు. ఉమాదేవి భౌతిక కాయం సందర్శనార్థం పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆత్మీయ అభిమానులు జిల్లా నలమూలల నుంచి వేలాదిగా తరలివచ్చారు. ఆమె పార్థివ దేహాన్ని కడసారిగా చూసుకొని కన్నీటి వీడ్కోలు పలికి నివాళులర్పించారు. శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి, ఆయన తనయుడు వై భీమిరెడ్డి ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఉమాదేవి ఆత్మకు శాంతిని చేకూర్చాలని దేవున్ని కోరుకున్నారు. భౌతికకాయాన్ని కడసారి చూసుకునేందుకు మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉషశ్రీ చరణ్, గుమ్మనూరు జయరాం, పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, అనంత, కర్నూలు జిల్లా శాసనసభ్యులు అనంత వెంకట్రామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి, దుద్దికుంట శ్రీధర్ రెడ్డి, పయ్యావుల కేశవ్, ఎస్ .వి మోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాపరెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజన, ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ జడ్పీ చైర్పర్సన్ తోపుదుర్తి కవిత, భాస్కర్ రెడ్డి, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## వాతావరణ సదస్సును జయప్రదం చేద్దాం

### - గాయకుడు లెనిన్ పిలుపు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సంగతులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం జరగనున్న వాతావరణం సదస్సు కార్యక్రమాన్ని జయప్రదం చేయవని ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గాయకుడు లెనిన్ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సంబంధించిన గోడపత్రికలను స్థానిక వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో శుక్రవారం నాడు వారు ప్రారంభించారు. ఈరోజు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గ్లోబల్ వార్నింగ్ మనిషి స్వార్థంతో ప్రకృతికి విరుద్ధంగా చేస్తున్న అనేక పనులవల్ల అటవీ సంపద తరుగుతోందని కాలుష్యం పెరిగుతోందని, గాలిలో కర్బన ఉద్గారాల శాతం రోజురోజుకూ పెరుగుతోందని, దీని ఫలితంగానే భూమి వేడెక్కుతూ వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటు న్నయని దీంతో భవిష్యత్తులో మనకు అనేక సమస్యలను వస్తాయని, ప్రపంచదేశాలన్నీ కలసి దుబాయిలో నిర్వహిస్తున్న సిఓపి-28 సదస్సుకు సమాహారంగా, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం,కాలుష్యాన్ని నియం త్రించడానికి ఆదివారం కుందుర్పి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాతావరణ మార్పులపై సదస్సును ఏర్పాటు చేశామని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పర్యావరణ పరిరక్షణకై అనేక సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్న పర్యావరణవేత్తలు ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. వాతావరణ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ ఏటీఎల్ నారాయణస్వామి, ఏఎఫ్ ఎకాలజీ టీం లీడర్ అరుణ్, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఐకెపి అధికారి హుస్సేన్, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు లక్ష్మణమూర్తి, బొమ్మలింగ, రఘువీరా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

### ధర్మవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి విజయ రాఘవేంద్ర డిమాండ్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేసేంతవరకు మా పోరాటాలు ఆగవని ధర్మవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి విజయ రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహిస్తూ తమ నిరసనను తెలియజేశారు. అనంతరం విజయ రాఘవేంద్ర తోపాటు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ గత రెండు రోజులుగా మా నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడం దారుణమన్నారు. అందుకే మా సమస్యలు పరిష్కరించేంత వరకు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని రద్దు చేయాలనీ, దీని ప్రకారం స్థిరాసి విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాస్థాయి ట్రిబ్యునల్ కు అప్పగిస్తారన్నారు. ఈ ట్రిబ్యునల్ నిర్ణయంపై అప్పిలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ పై అవకాశం ఉంటుందని తెలిపారు. వీరిపై రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉంటుందని సామాన్యుడికి అన్యాయం జరిగే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. స్థిరాస్తి హక్కులు, వివాదాలు, పరిష్కారం న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి, రాజకీయ కబంధ హస్తాల చేతుల్లోకి తీసుకొనే అవకాశం ఏర్పడుతుందన్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ప్రజాభిప్రాయం లేకుండా ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



కుందుర్పిలో ఉచిత అన్నదాన కార్యక్రమం

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వాసుపత్రిలో లేపాక్షి సుబ్రహ్మణ్యం ఫౌండేషన్ నిర్వాహకులు శుక్రవారం నాడు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుందుర్పి గ్రామానికి చెందిన విశ్రాంతా ఉపాధ్యాయులు కీర్తిశేషులు లేపాక్షి సుబ్రహ్మణ్యం పేరు మీదుగా ఏర్పాటు చేసిన సుబ్రహ్మణ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు ప్రతి నెల 8వ తేదీ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా డిసెంబర్ 8వ తేదీ శుక్రవారం రోగులందరికీ అందించే నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యాధికారిని అనుష ప్రారంభించారు. అనేక మంది రోగులకు భోజనం అందిచారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు సుబ్బలక్ష్మి, గోవిందు, రోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎరికల సంఘం జిల్లా అధ్యక్షురాలు



**బత్తలపల్లి, మేజర్ న్యూస్ :** బత్తలపల్లి లోని అంబేద్కర్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి సత్యసాయి జిల్లా ఎరుకుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎనలేనిదని రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా ఆయన స్వచ్ఛందంగా అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ జన సంఘం రాష్ట్ర నాయకులు ఎస్సీ జన సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ మాలవంతం రాంప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బత్తలపల్లి అంబేద్కర్ కాలనీ నందు విగ్రహాన్ని ఏర్పాటు చేయటం ప్రశంసనీయ దగ్గర విషయమన్నారు. త్వరలో జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా వాడవాడల అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవం



అగళి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోవెలసిన మహాలక్ష్మి అమ్మవారి 14వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం వేకువజాము నుండి గణపతి పూజ, గంగ పూజ, కలస పూజ, నవగ్రహ పూజ, కలశ స్థాపన, పంచామృతాభిషేకం నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి అర్చకులచే విశేష పూజలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను వాయిద్యాల నడుమ ఊరేగింపు గా తీసుకొచ్చి అమ్మవారికి అర్పించారు. అనంతరంభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహాలక్ష్మి దేవాలయ నూతన సముదాయ భవనాన్ని ప్రారంభించారు. ఈ వార్షికోత్సవ మహొత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం శిథిలం..

### - భయాందోళనలో ప్రజలు





తాడిమర్రి మేజర్ న్యూస్: తాడిమర్రి తహసిల్దార్ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. దాదాపు దశాబ్దపు కాలంలో నిర్మించిన కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. అధికారులు విధులు నిర్వహించే సమయంలో పైనుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయని వారు వాపోతున్నారు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు మీద పెచ్చులూడి పడి గాయాలు కూడా అయ్యాయి అన్నారు. పలుసార్లు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోలేదన్నారు.

## జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం : ఎమ్మెల్యే



కదిరి రూరల్, మేజర్ న్యూస్ :మండలం లోని ఎగువ పల్లి గ్రామ సచివా లయం పరిధి నందు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్ర మంలో శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దా రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధి కారం చేపట్టిన తర్వాత ప్రజలకు చేసిన మంచి కార్యక్రమాలను మనం ప్రతి వ్యక్తికి వివరిద్దా మన్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుం డా నేరుగా అర్హత కలిగి న ప్రతి ఒక్కరికి డి. బి.టి ద్వారా లబ్ధిదా రుల ఖాతాలో జమ చేయడం జరుగుతున్న విషయాన్ని, లంచగొండితనానికి, అధికార దుర్వినియోగానికి తాగు లేకుండా విష యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. నిజంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ కార్యక్ర మాలు అందుతున్నాయి అంటే అది కేవలం జగనన్న ప్రభుత్వం లోనే సాధ్యమన్నారు. కాబట్టి జగనన్న మళ్లీ మనం గెలిపించుకో వాలని వారు ముఖ్య మంత్రిగా కొనసాగితే సంక్షేమము అభివృద్ధి రెండు సమానంగా రాష్ట్రంలో అమల వుతాయన్నారు. జగనన్న చేపట్టిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం విజయవం త అయ్యేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మణికంఠ నాయక్ గరుడప్ప, ఇతర నాయకులు పాల్గొన్నారు

## అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వాలంటీర్ల ద్వారా ఈకేవైసి చేయించుకోండి : తహశీల్దార్

నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా ఉంటున్న పేద ప్రజల పట్టాలు పొంది న రైతులకు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు అవకాశం కల్పించిందని, అందుకోసం ఆయా గ్రామాలలోని వాలంటీర్ల ద్వారా వేలిముద్రలు వేయించుకొని ఈ అవకాశం సద్వినియం చేసుకో వాలని తాసిల్దార్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అర్హులైన రైతులు జాబితాలను వీఆర్వోల ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు ఫ్లోరోసిస్ వ్యాధి పరీక్షలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కుటుంబ వైద్యుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధి లోని మర్తాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలపై పరీక్షలు నిర్వహించినట్లు శుక్రవారం ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శ్వేత తెలి పారు. తాగు నీటిలో సాధారణ స్థాయి కన్నా అధిక సాంద్రతలో ఫ్లోరైడ్ ఉన్న నీటి వినియోగం వలన సంభవించే దుష్పరిణామాలను, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. పరిమితికి మించి ఫ్లోరైడ్ ఉన్న నీటిని సేవించడం వలన యువకులైన వృద్ధుల లాగా వేరొకరిపై ఆధార పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఫ్లోరైడ్ కారణంగా కాళ్లు చేతులు వంకర పోవ డం, అంగవైకల్యం సంభవించడం, దంతా లు గార పట్టడం జరుగుతుందని, ఫ్లోరై డ్ అధికంగా ఉన్న నీటిని సేవించడం వలన ఫ్లోరోసిస్ వ్యాధి కి గురై ఇటువంటి ఇబ్బందులకు గురికా వాల్సి వస్తుందన్నారు. ఫ్లోరైడ్ సాంద్రత తక్కువ ఉన్న నీటిని సేవించాలన్నారు. పిల్లలందరికీ స్కెలిటన్ ఫ్లోరోసిస్, డెంటల్ ఫ్లోరోసిస్ పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని గర్భవతులు, బాలింతలను పరిశీలించారు. దీర్ఘకాల వ్యాధితో మంచానికే పరిమిత మైన మహిళకు మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్ర మంలో సిహెచ్ఓ పవిత్ర, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను తీర్చాలి : ఎంపీపీ



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ లో సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కౌసల్య అధ్యక్షతన నిర్వహిం చారు . కరువు మండ లం గా ప్రకటించాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. వైద్య సిబ్బంది ఓబులే సు మాట్లాడుతుండగా గత నాలుగైదు సర్వసభ్య సమావేశా లకు మండల డాక్టర్లు రావడంలేదని అందు లో ముఖ్యంగా 104 దండువారిపల్లి మరి కొన్ని గ్రామాలకు వెళ్ల డం లేదని సర్పంచ్ రామచంద్రారెడ్డి తెలి పారు. బాలసముద్రం గ్రామంలో మినీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే కొక్కంటి క్రాస్ లో ప్రైవేట్ ల్యాబ్ లు, ఆర్ఎంపీ డాక్టర్లు ఆసుపత్రులు అనుమతులు లేకుండా నిర్వహిస్తు న్నారని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు రహంతుల్లా కోరారు. స్టేట్ బ్యాంక్ నందు పాడి పశువులకు సబ్సిడీ రుణాల అందించలేదని వారి నిర్లక్ష్యం వహిస్తున్నా రని, మిగతా బ్యాంకు లాగే ఈ బ్యాంకు లోను అన్ని రకాల రుణాలు మంజూరు చేసే విధం గా చూడాలని వైస్ ఎంపీపీ రమణమ్మ, నాగలక్ష్మి తెలిపారు. నాణ్యమైన కరెంట్ అందించాలని ఏఈ శ్రీకాంత్ ను ఎంపీటీసీ సభ్యులు కోరారు. మరాలపల్లి పడమటి వారిపల్లి, ఒడ్డుమరవ పల్లి, పోమే నాయక్ తండలో అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ ను కోరారు. దండు వారిపల్లి, వేపలపల్లి, గేమేనాయక్ తండ గ్రామాల ప్రభుత్వ పాఠశాల భవనాలలో పెంచులు ఊడి విద్యా ర్థిని ఇబ్బంది పెడుతు న్నారన్న విషయం ఏంఈవో లలితమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నత అధికారులకు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూల నరసింహులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కవిత, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ కొండా మల్లికార్జున, ఎంపీ టీసీ, వెంకటసుబ్బమ్మ, ఆదినారాయణ, సర్పంచ్ కృష్ణారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

కదిరి, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సదర్భంగా ప్రతి సోమవారం శివునికి దర్శించుకోవడానికి కదిరి డిపో ఆర్టీసీ వారు పలు శైవ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేసినామని కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. కదిరి డిపో నుండి ప్రతి ఆదివారం ఉదయం 11.00 గంటలకు అరుణా చలం, స్వర్ణ దేవాల యం, కాణిపాకం కు ప్రత్యేక సర్వీసు నడపడం జరుగు తుందన్నారు. ఛార్జి 920 ప్రతి సోమవారం ఉదయం కోటిలింగాల, బంగారు తిరుపతి, కైవారం, వైకుంఠం, కైలాసగిరి కు ప్రత్యేక సర్వీసును చార్జి రూ.550.00 లతో ఈషా ఫౌండేషన్, నంది హిల్స్, లేపాక్షి దర్శించుకోవడానికి ప్యాకేజీ టూర్ కు 500.00, త్రిలింగ దర్శనం యాగంటి, మహానంది, తాడిపత్రి బుగ్గ రామలింగే శ్వరస్వామి కు ప్రత్యేక సర్వీసుకు ఛార్జి 700, ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు శ్రీశైలం కు ప్రత్యేక సర్వీసు నడుపబ డును ఛార్జి 1200.00 మరియు ఇంకా భక్తాదులకు నచ్చిన ప్రదేశాలను కూడా ప్యాకేజీ టూర్లు గా నడుపబడును. ఒకవేళ ఏదైన ఊరి నుండి 40మంది భక్తులు ఉన్నచో బస్సు ను వారి ఊరి నుండి నదుపబడునని డిపో మేనేజరు తెలియజేసా రు.

## ఘనంగా కార్తీక శుక్రవారం పూజలు

**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలంలోని మల్లిన మడుగు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి కార్తీక మాసం శుక్రవారం



పూజలను ఘనంగా నిర్వహించారు .ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. ఆలయం సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశా రు. ఈ ఉత్సవాలను ఎస్సీ కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకొన్నారు.

## జిల్లాలో పోలీస్ స్పోర్ట్స్, గేమ్ మీట్ ప్రారంభం



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ , గేమ్ మీట్ ప్రారంభమయ్యాయి. ఈరోజు సబ్ డివిజనల్ పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ లు జరిగాయి. ఉదయం ...కళ్యాణదుర్గం, అనంతపురం జట్ల మధ్య 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. వీటిల్లో అనంతపురం సబ్ డివిజనల్ పోలీసు జట్టు విజయం సాధించింది. సాయంత్రం... అనంతపురం రూరల్ మరియు గుంతకల్లు పోలీసు సబ్ డివిజన్ల జట్ల మధ్య 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ జరిగింది. గుంతకల్లు సబ్ డివిజనల్ పోలీసు జట్టు గెలుపొందింది. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, ఆర్ ఎస్ ఐ లు ప్రవీణ్ కుమార్, మగ్బూల్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీలు కొనసాగింపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని తల్లిదండ్రుల కమిటీలను (పాఠశాల యాజమాన్య కమిటీలను) కొనసాగిస్తూ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు శ శ్రీనివాస రావు ఉత్తర్వులను విడుదల చేశారని జిల్లా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వరప్రసాద రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 1779 పాఠశాలలు ఉండగా, 1773 పాఠశాల యాజమాన్య కమిటీలు పనిచేస్తున్నాయని, ఈ కమిటీలు వచ్చే విద్యా సంవత్సరం, తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు వరకు కొనసాగనున్నాయని ఆయన తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు గమనించాలని ఏపీసీ తెలిపారు.

# సర్పంచుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**-టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయంలో టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ సమావేశం నిర్వహించారు. ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నికలలో ఎన్నుకోబడిన సర్పంచ్లు ప్రస్తుతం గ్రామాలలో ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయి పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని, దీని వలన మా గ్రామాల ప్రజలు కనీసం త్రాగడానికి త్రాగునీరు, రోడ్లు, లైట్లు, డ్రైన్స్ లేక పలు ఇబ్బందులు పడుతున్నారని మాగెచేరువు సర్పంచ్ నరసింహులు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకి ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా తన స్వంత పథకాలకు, అవసరాలకు దారి మళ్ళించుకొంది అని కంబాలపల్లి సర్పంచ్ మంజు మండిపడ్డారు. గ్రామ వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జి,11వ షెడ్యూల్లో పేర్కొన్న ప్రకారం గ్రామ పంచాయితీలలో విలీనం చేసి, సర్పంచ్ల ఆధ్వర్యంలోనే అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గొనిపేట సర్పంచ్ నాగరాజు డిమాండ్ చేశారు. గ్రామభివృద్ధి ఏమైనా జరిగింది అంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, సర్పంచులు కంబాలపల్లి సర్పంచ్ మంజునాథ్, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, గోనిపేట సర్పంచ్ నాగరాజు, బాలజీనాయక్, హనుమంతు, సానిపల్లి వెంకటేష్, మద్దిలేటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లను తొలగించండి

**- బిఎల్ఓ లు కమిషన్ పరిమితులు దాటి విధులు నిర్వర్తిస్తున్నారు**

**-ఈఆర్ఓ ను కలిసి వినతిపత్రం అందజేసిన తెదేపా నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా బోగస్ ఓట్లను వెంటనే తొలగించి తప్పులు లేని ఓటర్ లిస్టును తయారు చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి నాయకులు ఫణి కుమార్ పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, తదితరులు ఎలక్ట్రోల్ రిజిస్టర్ ఆఫీసర్ కలిసి వినతి పత్రం అందజేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ భోగస్ఓట్లు,డబుల్ ఓట్లు, శాశ్వత నివాసం లేని వారి ఓట్లు,మరణించిన వారి ఓట్లు,పెళ్లి అయి స్థానికంగా లేనివారి ఓట్ల వివరాలను ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారు జిల్లా కలెక్టర్ గారికి మరియు ఈఆర్ఓ కి గతంలోనేఅందజేయడం జరిగిందన్నారు. అయితే ఇంతవరకు చర్యలు తీసుకోవడంలో అధికారులు తాత్సారం ప్రదర్శిస్తున్నారని వారి పేర్కొన్నారు. గత మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్కి మరియు ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి భోగస్ ఓట్లు గుర్తించడం జరిగిందని వాటిని తొలగించమని కోరుతూ, బూతుల వారిగా బోగస్ ఓట్ల జాబితా తమరికి అందజేశామని కానీ ఇంతవరకు బోగస్ ఓట్ల తొలగింపుపై చర్యలు తీసుకోవడం లేదని ధర్మవరం నియోజకవర్గ ఈఆర్ఓ గారి దృష్టికి తెదేపా నాయకులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ గారు మాట్లాడుతూ కచ్చితంగా అనర్హులైనటువంటి ఓట్లను తొలగించడం జరుగుతుందని ఎన్నికల కమిషన్ 2024 వ సంవత్సరం జనవరి 5 న పబ్లిష్ చేసేటటువంటి ఫైనల్ లిస్టులో తప్పులు లేని ఓటరు జాబితను రాజకీయ పార్టీలకు అందివ్వడం జరుగుతుందని ఈఆర్ఓ తెదేపా నాయకులకు హామీ ఇచ్చారు.

# స్వచ్ఛమైన పాలన అందిస్తున్న సీఎం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గ్రామ స్వరాజ్యం సాధించిన నాడే గ్రామాల అభివృద్ధి సాధిస్తుందని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డి గ్రామాలలో స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్నారాయణ తెలిపారు. గోరంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్రెడ్డి పర్యవేక్షణలో బూదిలిలో నిర్మించిన సచివాలయ రైతు భరోసా హెల్త్ సెంటర్లను ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో అవినీతి రహితంగా ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అందజేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతు ముంగిటకే వారి సేవలను అందించడానికి రైతు భరోసా కేంద్రాలను జబ్బు పడిన వారు ప్రభుత్వ వైద్యం అందుకొవడానికి పట్టణానికి వచ్చేవారని, ఆ ఇబ్బందులు లేకుండా గ్రామాలలోనే హెల్త్ కేంద్రాలను ఏర్పాటు చేస్తు ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాటుపడుతున్నారని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిన సంక్షేమ పథకాలను అందించడం ఎక్కడ మడమ తిప్పకుండా పాలన సాగిస్తున్న మన ముఖ్యమంత్రిపై తెలుగుదేశం ప్రభుత్వం అవాక్కులు, చవాక్కులు పెలుతున్నారని, మీరు అధికారంలో వున్నప్పుడు ఎందుకు ఇటువంటి అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేయలేదని, మీరెందుకు అమ్మ ఒడి, చేయుత, వైఎస్సార్ రైతు భరోసా వంటి పథకాలను అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపిపి ప్రమీల నరసింహమూర్తి, జడ్పిటిసి జయరాంనాయక్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్రెడ్డి, సహకార బ్యాంకు అధ్యక్షులు శంకర్రెడ్డి, రాజేంద్రప్రసాద్, రఘురామిరెడ్డి, స్థానిక సర్పంచ్ రామాంజినేయులు, ఎంపిటిసి మంజునాథ్, తహశీల్దారు రంగనాయకులు, ఎంపిటిసి రఘునాథ్గుప్తా, వైస్ ఎంపిపిలు నాగభూషణ్రెడ్డి, రామలక్ష్మి, సత్యనారాయణతో పాటు నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

# సమన్వయంతో విధులు నిర్వర్తిస్తే న్యాయం జరుగుతుంది

**- ఆర్డిఓ రమేష్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు నమోదు జాబితా తయారీలో జాగ్రత్తలను పాటించాలని, అదేవిధంగా బిఎల్వోలు, బి ఎల్ ఏ లతో సమన్వయంగా ఉంటూ, పారదర్శకతో విధులు నిర్వర్తించినప్పుడే విజయాన్ని సాధిస్తామని ఆర్డీవో రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో వారు ఎన్నికల విషయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజా ప్రతినిధుల ద్వారా కలిగిన అనుమానాలను నివృత్తి చేస్తూ, వారు గతంలో ఇచ్చిన ఫిర్యాదులకు తగు వివరణ ఇస్తూ జాబితాను పంపిణీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని, ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు నూతనంగా చేర్చుట లాంటి అంశాలలో పారదర్శకతో , బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. బి ఎల్ వోలు ఎన్నికల నియమ నిబంధనలను పాటించి నియోజకవర్గంలో అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. తదుపరి కొన్ని పార్టీ ప్రతినిధులు తమ ఫిర్యాదులను రాత రూపకంగా ఇవ్వడంతో, స్పందించిన ఆర్డీవో విచారణ జరిపి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ యుగేశ్వరీ దేవి పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర ట్రస్ట్

# ఆధ్వర్యంలో నీటి బోరు ఏర్పాటు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బృందావన కాలనీలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ధర్మవరం తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి రాగా ఆయన పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వారికి త్రాగునీటి కొరకు బోరును వేయించారు . తనకల్లు నుండి బత్తలపల్లి కి వచ్చి ఇక్కడ ఇంటి స్థలం కొని నీటి కోసం ఇక్కట్లు పడుతున్న గుడిసెల కుటుంబాల కోసం బోరు వెయ్యడం జరిగింది. దాదాపు 75 కుటుంబాల నీటి కరువు తీర్చడం జరిగింది. 500 అడుగుల లోతు బోరు వేయించిడంతో 2 ఇంచుల నీరు పడింది. కాలనీవాసులు తాము అడగగానే వారికోసం నీటిని ఇవ్వటానికి బోరు వేయించిన పరిటాల శ్రీరామ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ గొనుగుంట్ల నారాయణ రెడ్డి, బత్తలపల్లి మండల క్లస్టర్ ఇంచార్జీ నెట్టెం రమణ, జక్కంపూటి నాగభూషణ,అయ్యప్ప, చల్లా ఒబుల నాయుడు, సంగాల సూరి, %బూ% శుబహాన్, టైలర్ రఫీ, సులేమాన్,మండల సదాసివ, ఐటీడీపి హరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం..

**- ప్రతిభా వికలాంగుల సొసైటీ అధ్యక్షుడు కే నాగరాజు**

**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శనివారం రామగిరి మహిళా శక్తి కార్యాలయంలో నిర్వహిస్తున్నాము. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ముఖ్య పాల్గొని మమ్మల్ని ఉత్సాహపరచాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నట్లు ప్రతిభ వికలాంగుల సొసైటీ అధ్యక్షుడు కే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, ప్రసంగాలు, ప్రతిభా వికలాంగులచే సాంస్కృతిక కార్యక్రమాలు ,పరికరాల పంపిణీ, ఆటలు వివిధ రకాల కార్యక్రమాలతో ఉంటుందని ఆయన తెలిపారు.

# వైఎస్సార్ బీమా కింద రూ.5 లక్షలు మంజూరు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాంపురం పంచాయతీ మరవపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవమ్మకు భర్త అంజనేయులు నాలుగు నెలల కిందట మిద్దె మీద నుంచి పడి ప్రమాదంలో చనిపోవడం జరిగింది. మృతుని భార్యకు లక్ష్మీ దేవమ్మకు వైయస్సార్ బీమా కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రాంపురం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సెక్రెటరీ జమీర్, వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి, నారాయణ, అంజనాయక్, సచివాలయం కన్వీనర్లు ఆదినారాయణ, వెంకటేష్, చిన్నఅంజి లక్ష్మి దేవమ్మకు వైఎస్సార్ భీమా కింద మంజూరైన రూ.5లక్షల చెక్కును ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తదదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపరిహారం పెంచి పునరావాసం కల్పించాలి

**- కదిరి గేటు రైల్వే ఓవర్ బ్రిడ్జ్ బాధితుల ఆవేదన**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో బాధితులుగా మాకు అన్యాయం జరిగిందని తెలుపుతూ ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ నష్టపరిహారం పెంచడంతోపాటు పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ తమ కష్టాన్ని టిడిపి నాయకులతో తెలుపుకున్నామని వారు మాకు మద్దతు ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఆర్డిఓ రమేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమములో టిడిపి నాయకులు ఫణికుమార్, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, కేశగాళ్ల సీనా, గోసల శ్రీరాములు, పఠాన్ బాబు ఖాన్, అత్తర్ రహీం భాషా తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఇన్చార్జి హెచ్ఎం ఆర్ఎస్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు పరిరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు నీరుగంటి వెంకటేష్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 రాష్ట్రపతిచే ఆమోదం పొందడం జరిగిందని 2019న వినియోగదారుల చట్టం భద్రత హక్కు సమాచార హక్కు ఎంపిక చేసుకునే హక్కు వినియోగించుకునే హక్కు నష్టపరిహారం పొందే హక్కు విద్య పొందే హక్కు ఆరోగ్యకరమైన పరిసరాల పై పరిశుభ్రత హక్కు రాజ్యాగం ప్రకారం భారతదేశంలో నివసించే ప్రజలకు కలదు అని విద్యార్థులకు తెలిపారు. అదేవిదంగా మనం ఎదయిన వస్తువు కొన్నప్పుడు దానికి తప్పనిసరిగా కొనుగోలు బిల్ తీసుకోవాలి అని అన్నారు. ఈ చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమం టీచర్లు శ్రీరామ్ నాగరాజు ఆనందకుమారి వీరి ఆధ్వర్యంలో పాటశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు చేపట్టాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా నందు జిల్లా కలెక్టర్ శ్రీ అరుణ్ బాబు పై ఆరోపణలు చేస్తే సహించమని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంటరింగ్ కమిటీ బి. రాంప్రసాద్ నాయక్ ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సత్యసాయి జిల్లా కలెక్టర్ పై లేనిపోని ఆరోపణలు చేయడం ఈ ఘటనపై తీవ్రంగా ఖండిస్తున్నారు. రాజ కీయ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జాబి ఉల్లా, మార్కెట్ చాంద్ బాషా ఇలాంటి వారి పైన వెంటనే చర్య లు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాల న్నారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్‌ను దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఓబులదేవరచెరువు,మేజర్ న్యూస్ :



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ను దూషించిన హిందూపురానికి చెందిన అధికార పార్టీ నాయకులు పై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ పార్టీ పుట్టపర్తి నియోజక వర్గ నాయకులు గుమ్మగట్ట ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ జిల్లా కలెక్టర్ ను గౌరవం లేకుండా ఫోన్లో దూషించిన, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, దృష్టికి తీసుకెళ్లి నట్లు ఆయన ప్రకటన లో తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా, జిల్లా కలెక్టర్లను గౌరవించే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## యానిమేటర్ పై ఫిర్యాదు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముత్యాలవారి పల్లి చెందిన ఆనిమేటర్ శంకరప్పపై తనకల్లు పోలీసులకు శుక్రవారం ముత్యాల వారి పల్లి గుంటి గంగమ్మ మహి ళా సంఘం సభ్యులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ మా సంఘం సభ్యులు పదిమందికి గాను రూ. 10 లక్షలు అనంత గ్రామీణ బ్యాంకు వారు అందిం చగా, అందుకు కట్టాల్సిన కంతులు నెలకు ఒక్కొక్క సభ్యు రాలు రూ. 5000 ప్రకారం ప్రతినెల కడుతూ ఉండేవార మని, కొన్ని నెలలు ఆనిమేటరు చేతికి కట్టడంతో అతను కొన్ని కంతులు కట్టి, మరికొన్ని కంతులు ఎగవేయడంతో బ్యాంకు సిబ్బందిని అడిగి వివరాలు తీసుకొని ఆ వివరాల ప్రకారం దాదాపుగా 1,35,000 వరకు బ్యాంకుకు చెల్లించ కుండా మోసం చేశాడ ని బాధితులు వాపో యారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు, మండల అధికారుల దృష్టికి పోయినా కూడా ఫలితం లేకపో వడంతో ఎట్టికేలకు ఎస్ఐ రాజశేఖర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యత లకు డబ్బు ఇప్పిచడంతోపాటు అతనిపైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ ఫిర్యాదు చేసిన వారిలో సంధ్యా రాణి, మంగమ్మ, అంజనమ్మ, శివమ్మ, గంగులమ్మ ,చిన్న పాప, భవాని, తదితరులు ఉన్నారు.

## హౌసింగ్ బిల్లులు వేగవంతం చేయండి

అమడగూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో నిరుపేదలు నిర్మించు కున్న ఒక్క గృహాల ఇంటి బిల్లులను వేగవంతం చేయాలని వైఎస్ఆర్సిపి మండల పరిశీలకుల బొగ్గు సురేష్ పేర్కొన్నారు. హౌసింగ్ సమస్యలపై మండలం లోని గుండు వారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సోలుకుంట్ల, మామిడి మాకులపల్లి, కొలిమిరాల పల్లి, గాజులపల్లి తదితర గ్రామాల్లో హౌసింగ్ అధికారులతో కలిసి, పెండింగ్ లో ఉన్న నిర్మాణాలను పరిశీలిం చారు. బిల్లులు వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో జడ్పి టిసి శివశంకర్ రెడ్డి, మండల కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి, హౌసింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి, మేజర్ న్యూస్ :

కదిరి రూరల్ మండ లం లోని ముత్యాల చెరువు నందు నూత నంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం ను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు తీసు కొచ్చే విధంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలను, ప్రతి పేద వారికి ఆధునిక వైద్యం అందించే విధంగా వెల్నెస్ సెంటర్ ను అందుబాటులోకి తీసు కొచ్చారన్నారు. అంతే కాకుండా సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ వ్యవస్థల ద్వారా దాదాపు నాలుగు లక్షలకు పైగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ, గత 30 సంవత్సరాలలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేపట్టారన్నా రు. కులం మతం వర్గం పార్టీ అన్న బేధం లేకుం డా అర్హతే ప్రామా ణికంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలను వాలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతున్నదన్నారు. నేడు సచివాలయం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రతి కార్యక్రమం కూడా ఇంటి వద్ద నుండే పొందగలుగుతున్నారన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా వైద్య సేవలను అందు బాటులోకి తీసుకొచ్చి ప్రతి పేదవారికి కార్పొ రేట్ వైద్యాన్ని జగనన్న అందజేస్తున్నారన్నారు. రూ. 1000 పైన దాటిన ప్రతి జబ్బుకు కూడా ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తూ తన తండ్రి దివంగత రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నారన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమా లను యావత్ దేశం మొత్తం చూస్తున్నదని, మరి ఈనాడు దేశంలో రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచింది అంటే జగన్మోహన్ రెడ్డి కృషి ఎటువంటిదో మీ అందరికీ తెలు సన్నారు. ఇలాంటి జన రంజకమైన పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. మంచి భవ నాలను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన కాంట్రా క్టర్ ను, అందులకు సహకరించి స్థలాన్ని కేటాయించిన స్థల దాతలను, నిర్మాణానికి చేదోడుగా ఉన్న ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నా థరెడ్డి, మధుకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృపాకర్ రెడ్డి , ఎంపీడీ వో అంజనప్ప, ఇతర నాయకులు, సచివా లయ ఉద్యోగులు అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పశువైద్యాధికారిలో చలనం కరువు!

**- పాడి రైతులన్నపై చిన్నచూపు**

**- మరోఆవు మృత్యువాత - కన్నెత్తి చూడని సిబ్బంది**

**-చర్యలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్**

**కదిరి, మేజర్‌న్యూస్ :**

ఆయ్యా... అనారోగ్యంతో ఆవులు మృత్యు వాత పడుతున్నాయి. ఏం చేయాలో దిక్కు తోచలేదు. వైద్యం అందించండి మహా ప్రభో.. అంటూ ఆ పాడి రైతన్నలు వేడుకొన్నా పశువైద్యాధికారి అంతులేని నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున గుప్పు మంటున్నాయి. అయ్యో పాపం.. మూగ జీవాలు అంటూ శుక్రవారం 'సూర్య' దినపత్రికలో ప్రచురితమైంది. కథనంలోనే ఆవు మృత్యువాతతో పాటు అనారోగ్యంతో మరో ఆవు ఉన్న విషయాన్ని స్పష్టంగా తెలిపినప్పటికీ పశువైద్యాధికారిలో చలనం కరువైంది. ఆ వైపు కన్నెత్తి చూకడ పోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. పాడి రైతులంటే అంత చులకనా అంటూ ఆ గ్రామస్తులు దుమ్మెత్తి పోస్తున్నారు. సకాలంలో వైద్యం అందక మరో ఆవు మృతి చెందింది. పాడి రైతు తన గోడును వెల్లబోసుకొన్నా పట్టనట్లు పశువైద్యాధికారితో పాటు ఆ శాఖ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సిగ్గు చేటుగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గాండ్లపెంట మండల పరిధిలోని నరసప్పగారిపల్లిలో గత రెండు రోజుల క్రితం బొబ్బలతో ఆవు మృతి చెందింది. మరో కొన్ని ఆవులు అంత్రాక్స్ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మూగ జీవాలు పడుతున్న ఇబ్బందులతో రైతన్నల కళ్ల నుంచి కన్నీరే. పట్టించుకొనే నాథుడు, వైద్యం చేసేవారు కరువవడంతో వారు ఆవేదన వర్ణణాతీతం. పాడి రైతు ప్రబలుతున్న వ్యాధి గురించి వారం క్రితమే సంబందిత శాఖ అధికారులకు తెలిపారు. సకాలంలో అధికారులు స్పందించివుంటే రైతన్న నష్టపోయే పరిస్థితి ఉండదని ఆ



గ్రామస్తులు వాపోతున్నారు. వ్యాధి సోకకుండా వైద్య సౌకర్యాలు కల్పించాల్సిన పశువైద్యాధికారితో పాటు ఆ శాఖ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

### కథనమా.. అయితే నాకేంటి?

బాధ్యతగా ఉండాల్సిన పశువైద్యాధికారి, ఆ శాఖ సిబ్బంది బాధ్యతను విస్మరించారన్న విషయం స్పష్టంగా అర్థమవుతోంది. పాడి రైతన్నల గోడు 'సూర్య' దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైంది. కథనంపై స్పందించాల్సిన ఆ అధికారి కథనమా.. అయితే నాకేంటి అనే తరహాలో వ్యవహరించడం పట్ల పలు విమర్శలు తావిస్తోంది. జిల్లా ఉన్నతస్థాయి అధికారులు సమస్యలపై వచ్చే కథనాల పట్ల స్పందించాలని వారు స్పష్టంగా తెలిపినప్పటికీ క్షేత్ర స్థాయిలో తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు గాండ్లపెంట పశువైద్యాధికారి, ఆ శాఖ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో అర్థమవుతోంది.

### ప్రభుత్వమే ఆదుకోవాలి ..పాడి రైతు గణేష్

అప్పులు చేసి ఆవులను కొనుగోలు చేశానని, బొబ్బల వ్యాధితో రెండు ఆవులు మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయానని, ప్రభుత్వమే ఆదుకోవాలని పాడి రైతు గణేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. సకాలంలో పశువైద్యాధికారులు వైద్యం అందించివుంటే బ్రతికేవని కన్నీటి పర్యంతమయ్యారు.

## అగళిలో శ్రీరామ దేవాలయం పునఃనిర్మాణానికి భూమిపూజ



**అగళి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అగళిలో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీరామ ఆలయం పునః నిర్మాణానికి శుక్రవారం పునాది రాయివేసి బ్రాహ్మణులు వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేశారు. పాత ఆలయం ఉన్నచోటే రూ.1కోట్ల ఖర్చుతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయబోతోంది. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నారాయణ శాస్త్రి, సీతారామశాస్త్రి, రఘురామ శాస్త్రి, సుబ్రహ్మణ్యం శాస్త్రి, నివృత్త కరణం శ్రీనివాసరావు తనయుడు కృష్ణమూర్తి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, రాజారావు, ప్రకాష్, భాస్కర్, హనుమంతరావు, వెంకటేష్ కుమార్, గ్రామం పుర ప్రముఖులు,సర్పంచ్ హనుమంతరాయప్ప,ఫణీంద్ర కుమార్, వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు 30 కుర్చీల వితరణ



కదిరి, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట కు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్నారై అచ్చిరెడ్డి నాగిరెడ్డి 30 కుర్చీలు వితరణ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు కుర్చీలు కొరతగా ఉన్న దని సమస్యను నాగిరె డ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన కుర్చీలను అందజేయడం జరి గింది. గతంలో కూడా ఈ ఉన్నత పాఠశాలకు లైబ్రరీ తరగతి గది విద్యార్థులకు త్రాగు నీటి బోరు, ఆర్ ఓ రిపేరు మొదలగు కార్యక్రమాలకు తన సహాయం అందించా రు. ఇంకా పాఠశాలలో ఏ సమస్యలు ఉన్నా తక్షణమే స్పందించి పాఠశాల అభివృద్ధిలో దోహదపడుతున్నారు ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యా యుని ,ఉపాధ్యా యులు, ప్రధానోపా ధ్యాయులు పాల్గొని నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శిరీష, ఎస్టియు జిల్లా గౌరవాధ్యక్షుడు రామాంజులు యాదవ్, ఎస్ టి యు జిల్లా కౌన్సిల్ మెంబర్ రమణ నాయక్, ఎస్ డి ఎస్ఎస్ ఏఏ సెక్రటరీ సందీప్ కుమార్, ఉపాధ్యాయులు ముర ళి, రహీం, వరలక్ష్మి, సుదర్శన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని రహమత్పూర్ సర్కిల్ సమీపంలో నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు శుక్రవారం ఉదయం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనంలోని అదనపు గదులు,అదనపు సౌకర్యాలతో కూడిన వసతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన ఈ భవనాన్ని రెండు కోట్ల వ్యయంతో సాంఘిక సంక్షేమ శాఖ నిధుల ద్వారా ప్రారంభిం చుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించుకున్న ఈ భవనాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులము ,షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజలు ఈ భవనాన్ని తక్కువ ఖర్చుతో వివాహాది శుభకార్యాలను చేసుకొనుటకు అనువుగా ఉంటుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ ప్రజలు చదువుకుంటే ఆ చదువు ద్వారా ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని, అంబేద్కర్ ఆశలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తిక్, జిల్లా సాంఘిక



సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఏపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రామ్, స్థానిక కౌన్సిలర్లు నాగేంద్రమ్మ ,సతీష్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు, జాంబవంత డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు సర్పంచులే మూల స్తంభాలు

**– సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల సర్వతో ముఖాభివృద్ధికి గ్రామ సర్పంచులే మూల స్తంభాలని మాజీఎమ్మెల్సీ ,నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని యాదవ కళ్యాణమండపం నందు నియోజకవర్గం సర్పంచుల సంఘము ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు . సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు ఇస్మాయిల్, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భూషణ్ లు పాల్గొన్నారు.సర్పంచులు డిమాండ్ల పరిష్కరించాలని వాళ్లకు మద్దతు తెలుపుతూ సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా పంచాయతీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలు గా మార్చి వేసింది అని ధ్వజమెత్తారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు సమాంతరంగా సచివాల య వ్యవస్థను తీసుకువచ్చి గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు . దీనికి తోడు 36 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు మంజూరు చేయకుండా వాటిని కూడా ముఖ్యమంత్రి నిర్వీర్యం చేశారని



ఆయన విమర్శలు గుప్పించారు. మడకశిరలో వైకాపా నిర్వహించిన బస్సు యాత్ర పై స్పందిస్తూ చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూడని ఈ నేతలు మా నాయకు నిపై బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు. ఈ నియోజక వర్గంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , మైనార్టీల పైన అక్రమ కేసులు బనాయిస్తూ నేను ఒక్క అక్రమ కేసు బనాయించలేదు అని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. పాత్రికేయులపై సైతం అక్రమ కేసులు బనాయించిన ఘనత నీదని ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు.ఈ సందర్భం గా గ్రామ వికాస్ పత్రాలు పంపిణీ చేసి త్వరలో జరగబోవు పంచాయతీరాజ్ ఛాంబర్ జోనల్ మీటింగ్ కడప జిల్లాలో జరుగుతుంది అని ఈ కార్యక్రమనికి ప్రతిపక్ష పార్టీలు అన్నీ హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,జడ్పిటిసి ఉమేష్, రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి గురుమూర్తి , మండల కన్వీనర్లు మదన కుంటప్ప ,కుమార్ స్వామి , మనోహర్ ,లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, గణేష్ ,మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప ,మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి , సర్పంచులు నాగరాజు , నరేంద్ర ,నరసింహమూర్తి , నారాయణప్ప , చంద్రప్ప , లింగరాజు ,ధనుంజయ , రామాంజనేయులు , జిల్లా అధ్యక్షులు మైనారిటీ అధ్యక్షుడు వీరసేవ సంఘం అధ్యక్షుడు దుర్గేష్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116




# పోలీసుల మానవత్వం... కిడ్నీ బాధిత మహిళా కానిస్టేబుల్‌కు ఆర్థిక సాయం

**– సేకరించిన రూ. 7.70 లక్షలు అందజేసిన జిల్లా ఎస్పీ**

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :
అనంతపురం జిల్లా పోలీసులు మానవత్వం చూపారు. సాటి మహిళా కానిస్టేబుల్ కిడ్నీలు ఫెయిల్ అయ్యి మార్పిడి కోసం ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించి కానిస్టేబుల్ నుండీ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వరకు ఆర్థిక తోడ్పాటు అందించారు. ఇలా సేకరించిన రూ. 7.70 లక్షలను కిడ్నీ బాధితురాలైన అనంతపురం ఎస్సీ ఎస్టీ సెల్ మహిళా కానిస్టేబుల్ కుళ్లాయమ్మకు ఎస్పీ చెక్కు రూపంలో రూ. 7.20 లక్షలు, నగదు రూపంలో రూ. 50 వేలు కలిపి రూ. 7.70 లక్షలను అందజేశారు. కిడ్నీ మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా చేయించుకోవాలని... మానవత్వంతో డబ్బు అందజేసిన ప్రతీ ఒక్కరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, డీసీఆర్బి సి.ఐ విశ్వనాథచౌదరి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో అక్రమాలు అవాస్తవం

**– అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై ఎస్పీకి ఫిర్యాదు చేశాం**

**– అంబేద్కర గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సోషల్ మీడియాలో వచ్చిన వీడియో ఆధారంగా, కొర్రపాడు గురుకులం లో ఈనెల 4న సమగ్ర విచా రణ చేశామని, అక్రమాలు జరిగాయనే ఆరోపణ లు అవాస్తమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణలో వీడియో లేదా ఫోటోలో చూపిన వాహనము లోని వి గురుకులం లో జూన్ 2023 లో (6 నెలల క్రితం ) విద్యార్థులకు ఉపయోగపడని గత సంవత్సరపు పాత పుస్తకాలు తీసుకెళ్తున్న వాహనం అని, వాటిని గురుకులంలోని హెచ్‌కెసి కమిటీ ఆమోదం తోనే కొటేషన్ ప్రకారము, అమ్మడం జరిగిందని తెలిపారు. అమ్మిన తర్వాత వచ్చిన మొత్తము స్కూల్ ఖాతా లో జమ చేశామని,అంతే తప్ప సరుకులను తరలిస్తున్న వాహనం కాదని విచారణలో తేలిందన్నారు. ఇక 3 నెలల క్రితం గురుకులం లో పని చేస్తూ గురుకులం లోనే నివాసం ఉంటున్న పార్ట్ టైం వ్యాయమ శిక్షకులు ఉదయం 7 గంటల సమ



యంలో విద్యార్థులతో పాటు జడ వేసుకునే సందర్భం లో తీసిన ఫోటో అని , విద్యార్థులుతో ఎటు వంటి మసాజ్‌లు చేయిం చుకోలేదని, విచారణలో వెల్లడి అయిందన్నారు. అంతే తప్ప గురుకులం లో ఎటువం టి అక్రమాలు కానీ, అవకతవకలు కానీ, విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఎవరో తమ ఉనికి కోసం ఇటు వంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కనీసం ప్రిన్సిపాల్ ను గానీ, జిల్లా అధికారికి గానీ అంతకుమునుపు ఎటువంటి ఫిర్యాదు చెయ్యలేదని, 6 నెలల తరు వాత ఇప్పుడు కనీసం వాస్తవాలు తెలుసుకోకుం డా ప్రతిస్పం దన అడగకుండా సోషల్ మీడియా లో ఇటువంటి ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని 7న జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశామని డిసీవో తెలిపారు.

# నేడు 'ప్రజావేదిక'

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి ఎంపీడీఓ కార్యాలయంలో నేడు శనివారం ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రంగరావు తెలిపారు. కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

# కారు, లారీ ఢీ.. వ్యక్తి మృతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : పరిధిలోని దేవరెడ్డిపల్లి గ్రామ సమీపాన జాతీయ రహదారిపై శుక్రవారం ఎదురెదురుగా వచ్చిన కారు లా రెడ్డి కొన్న సంఘటనలు ఆనంద్ (24) అనే వ్యక్తి మృతి చెందాడు. తమిళ నాడుకు చెందిన ఆనంద్ కదిరిలో ఉంటూ తనకల్లు మండలం లోని కొక్కంటి క్రాస్ లో బేకరి నిర్వహిస్తునట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎస్సై లింగన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# 15న వేలంపాట..

నల్లచెరువు,మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దీన్నీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఒకసం వత్సరం కాలంపాటు (శ్రావణమాసంమినహాయించి) టెంకాయ లు, పూజా సామాగ్రి, పూలహారాలు, వీడిపూలు విక్రయా లు, పార్కింగ్ రుసు ము వసూలుచేయు హక్కులను పొందు టకు 15 వతేదీ బహిరంగ వేలంపాట నిర్వహించునట్లు ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. వేలంపాట యందు పాల్గొన్న దలిచిన వారు దరావ త్తుగా రూ. 20 వేలు చెల్లించాల్సి ఉంటుం దని ఆలయ కమిటీ అధ్యక్షుడు తెలిపారు.



# హిందూపురం పార్లమెంట్ పరిధిలో వాల్మీకులకు అవకాశం కల్పించండి

పుట్టపర్తి మేజర్ న్యూస్: హిందూపురం పార్లమెంటు పరిధిలో వాల్మీకి బోయలకు ప్రాధాన్యత కల్పించాలని వాల్మీకి సంఘం నేతలు కోరారు. శుక్రవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని శిల్పారామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన వాల్మీకి సంఘం నేతలు సమావేశం అయ్యారు. హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వాల్మీకి సాధికారత అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు వాల్మీకి సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ హిందూపురం పార్లమెంటు పరిధిలో దాదాపు రెండు లక్షల 40 వేల మంది వాల్మీకి ఓటర్లు ఉన్నారని, పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాలలోని అభ్యర్థుల జయాపజయాలను వాల్మీకి ఓట్లు ప్రభావితం చేస్తాయన్నారు. పార్లమెంటు పరిధిలో వాల్మీకులకు తెలుగుదేశం పార్టీ ఎంపీ లేదా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఇంతవరకు ఎలాంటి అవకాశాలు కల్పించలేదని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వాల్మీకులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు తప్ప ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత కల్పించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం వాల్మీకులకు తగిన ప్రాధాన్యత కల్పించలేదన్న నిరాశ వాల్మీకులలో నెలకొన్నదని, నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో అధిక సంఖ్య బలం కలిగిన వాల్మీకులకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో వాల్మీకి సంఖ్య బలానికి ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో పలువురు వాల్మీకి సంఘం నేతలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



కదిరి, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరు అరుణ్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం అధికార పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిక్కీ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ వెంకట రమణ కోలా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల పుట్టపర్తి పర్యటన సందర్భంలో కొంతమంది అధికార పార్టీ నేతలకు విఐపి పాసులు ఇవ్వలేదని ఆక్రోశంతో కలెక్టరు పై నిందలు వేయడం సహేతుకం కాదన్నారు. వీఐపీ పాసుల విషయంలో ప్రోటో కాల్ ని అనుసరించి పాస్ లు మంజూరు చేస్తారని ఆయన పేర్కొన్నారు. నియమ నిభంధనలు తెలుసు కోకుండా దీనికి కారణం కలెక్టరే నంటూ. ఒక బాధ్యత కల ఐ. ఏ. ఎస్. అధికారిని దూషి%శీ%చిన నేతల పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. సత్య సాయి జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, రెవిన్యూ అధికారులు కూడా తీవ్రంగా ఖండించారు. ఈ విషయం పై తగిన చర్యలు తీసుకొని, అనుచిత వ్యాఖ్యలు చేసిన నాయకులను వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా కలెక్టర్‌పై ఆరోపణలు చేస్తే సహించం

## - ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి - మాదిగ ఉద్యోగుల సమైక్య

కదిరి, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా కలెక్టర్ పై లేని పోని నిందారోపణలు చేయ డం సంఘటన పై శుక్ర వారం జిల్లా వ్యాప్తంగా, మాదిగ ఉద్యోగ సమై క్య తీవ్రంగా ఖండిం చారు. గత నెలలో ముఖ్యమంత్రి పర్యట న సందర్భంగా ప్రోటో కాల్ ని అనుసరించి పాస్ లు మంజూరు చేస్తారని నియమ నిభందనలు తెలుసు కోకుండా దీనికి కారణం కలెక్టర్ గారే నంటు ఒక బాధ్యత కల ఐ. ఏ. ఎస్. అధికారిని దూషించిన హిందూ పురం మునిసిపల్ వైస్ఛైర్మన్ జబీబుల్లా, మార్కెట్ మెంబెర్ చాంద్ బాషా పై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కదిరి డి.ఎస్.పికి వినతి పత్రం అందజే శారు. సత్య సాయి జిల్లా అన్ని శాఖల ఉద్యోగాల సంఘాల పై విషయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ విషయం పై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాదికారికి విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో జాతీయ నాయకులు ఆనంద్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి. నాగేంద్ర నాథ్, కదిరి డివిజన్ అధ్యక్షులు శ్రీనివా సులు, కదిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి పలక నాగరా,జు ముఖ్య సలహాదారులు నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

తాడిపత్రి మేజర్ న్యూస్ :

పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ గంగయ్య పేర్కొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని కాలువ గడ్డ వీధిలో రమాదేవి, వెంకటరామిరెడ్డి దంపతులపై కత్తితో దాడి చేసి బంగారు కోసం ప్రయత్నించి పరారైనట్లు తెలిపారు. సాయి తేజ థియేటర్ వద్ద అతడిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

# డిసెంబర్ నెల బియ్యం ఎక్కడ.?

## - ఇప్పటి వరకు పంపిణీ కానీ రేషన్ బియ్యం




రొళ్ల, మేజర్ న్యూస్ :రొళ్ల మండలంలోని బియ్యం కార్డుదారులకు ఇంటింటికి ఎండీయూ వాహనాల ద్వారా నిత్యావసర సరకులు కొన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు పంపిణీ కాలేదు. ఇంటింటికి పంపిణీ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వ ప్రచారం ఆర్భాటమే తప్ప.. క్షేత్రస్థాయిలో భిన్నంగా ఉంది. ఈనెలకు సంబంధించి బియ్యం కార్డుదారులు ఎదురు చూస్తున్నారు. ఎందుకు పంపిణీ కాలేదు..? కార్డుదారులు అందుబాటు లో లేరా..? ఉన్నా తీసుకోలేదా? ఇలా వీటన్నిటినీ పర్యవేక్షించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో కనీస దృష్టి సారించగాపోతున్నారని ప్రజల విమర్శిస్తున్నారు. ఎండీయూ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందనే ఆరోపణలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి రొళ్ల మండల పరిధిలో గల రొళ్ల గొల్లహట్టి గ్రామంలో ఈనెల10 కావస్తున్న కొందరు కార్డుదారులకు బియ్యం పంపిణీ చేరలేదు.. ఈ గ్రామంలో సుమారు 130 కార్డులు ఉండగా కేవలం 80 కార్డులకు మాత్రమే ఇంతవరకు బియ్యం పంపిణీ చేశారు. మిగిలిన 40 కార్డులకు ఇంతవరకు రేషన్ పంపిణీ చేయలేదు. దీంతో నెల మొదటివారంలో రావాల్సి రేషన్ బియ్యం.. చివరి వారంలోకి వచ్చినా అందకపోవ డంతో కార్డుదారులు పరేషాన్ అవుతున్నారు. ప్రజా బియ్యం కోసం రేషన్ దుకాణాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ప్రజలు ఎండీయూ వాహనాలు కదలవు. ఆపరేటర్లకు వేతనాలు మాత్రం జమవుతాయిని విమర్శిస్తున్నారు. అది కూడా గ్రామాల్లో ఒకే చోటు సరకులు పంపిణీ చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పేరుకు దుకాణం ముందు వాహనాన్ని ఉంచుతున్నారు. పంపిణీని పర్యవేక్షిం చాల్సిన వాలంటీర్లు తమకేమి. పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఇంతకు గ్రామాల్లో వాహనం ఎప్పుడొస్తుంది? ఎక్కడిస్తారో తెలియదు. ప్రధానంగా సమయపాలన లేదు. ఒకవేళ గ్రామంలోకి వస్తే వీధిలోనే ఒకేచోట నిలిపి సరకులు ఇచ్చి వెళుతున్నారు. ఆ సమయంలో ఇంటివద్ద ఉన్న వారికే సరకులు. అందుబాటు లేకుంటే కష్టతరంగా మారిందని ఇంతకు ఈ గ్రామానికి డీలర్ ఎవరు? ఒక్కర లేక ఇద్దర అని గ్రామ ప్రజలు అయోమయంలో వేచి ప్రశ్నిస్తున్నారు. టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఈ గ్రామానికి హనుమంతనపల్లి పరిధిలో రేషన్ ఇచ్చేవారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉన్నపళ్ళ%శీ%గా రోళ్ల -1, రొళ్ల-2 పంచాయతీ ఏర్పాటు చేశారు. పంచాయతీలు మారడంతో రొళ్ల గొల్లహట్టి తాండ కార్డులను రెండు పంచాయతీలకు కలిపేశారు. దీంతో కార్డుదారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఇదే సమాచారం పై ఎండిఎం ఆపరేటర్ నాగేష్ విచారించగా రొళ్ల గోల్ల హట్టి కార్డులు రొళ్ల-1 కు కలపడంతో కార్డులు ఎక్కువఐ స్టాక్ తక్కువ రావడంతో కార్డుదారు లకు సరిపడే బియ్యం అందించలేకపోతున్నామని ఇదే సమాచారం కూడా పలుమార్లు ఉన్నత అధికారుల దృష్టికి తెలిపిన కూడా దృష్టి సారించడం లేదని పేర్కొన్నారు. వీటిపై డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి ను వివరణ కోరగా వాలంటీర్ మ్యాపులు కార్డులు తారుమారు జరిగి ఉంటాయని తెలిపారు. కనీసం ఇప్పటికైనా ఉన్నంత అధికారులు దృష్టి సారించి తారుమారు జరిగిన రొళ్ల గొల్లటి సంబంధించిన కార్డులను హనుమంతనపల్లి రేషన్ దుకాణానికి బదిలీ చేసి కార్డుదారులకు సహకరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రాష్ట్రపతి అవార్డు పొందడం నా అదృష్టం

## - సాయికౌస్తువ్ దాస్ గుప్తా



పుట్టపర్తి టౌన్ మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ వికలాం గుల దినోత్సవం సంద ర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో ఈనెల 4వ తేదీన జరిగిన ప్రతిష్టాత్మక వేడుకల్లో దివ్యాంగజన్ 2023 సాధికారత కోసం జాతీయ అవార్డును పుట్టపర్తికి చెందిన సాయి కౌస్తువ్ దాస్ గుప్తాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి విచ్చేసిన గుప్తా తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ భారతదేశపు వీల్ చైర్ వారియర్ యాక్సెసిబిలిటీ, ఇన్ క్లూజన్ రంగంలో తన అసాధారణమైన సహకారానికి గుర్తింపు పొందిన నేను గ్లోబల్ టెడ్ ఎక్స్ మోటివేషనల్ స్పీకర్, 90శాతం లోకోమోటర్ వైకల్యం ఉన్న నాకు శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో దివ్యాంగజన్ విభాగంలో వ్యక్తిగత నైపుణ్యానికి జాతీయ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గిన్నిస్, లిమ్కా వరల్డ్ రికార్డు కలిగిఉన్న దాస్ గుప్తా ఇప్పటి వరకు వివిధ వేదికలపై 500 పైన అవార్డులను అందుకున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా పుట్టపర్తి నుంచి ఢిల్లీకి వెళ్లడానికి విమానంలో తనకు అనుగుణమైన సౌకర్యాలు లేనందువల్ల తన సొంత వాహనంలోనే ఢిల్లీ వెళ్లి రావడానికి చిన్న చిన్న ఇబ్బందుల సైతం ధైర్యంగా ఎదుర్కొని దాదాపు 8 రోజులు ప్రయాణం చేశానని తెలిపారు. చివరగా సామాన్య ప్రజలకు తన సందేశాన్ని వివరిస్తూ సత్య సాయి ఆశీస్సులతో పూర్తి అంగవైకల్యం ఉన్న నాలాంటి వాళ్లు సమాజంలో బ్రతికి జీవిస్తున్నప్పుడు అలాంటిది సామాన్య ప్రజలు జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని సంతోషంగా నవ్వుతూ జీవించాలని కోరుకున్నారు. శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులతో రాబోయే రోజుల్లో కూడా పద్మశ్రీ అవార్డును పొందాలని దాస్ గుప్తా ఆకాంక్షించారు.

# పుట్టపర్తి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏర్పాటు..

**పుట్టపర్తి క్రైమ మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆదేశం మేరకు పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీ వి . బి. భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మరియు ప్రత్యేక ఎన్నికల నిర్వహణ అధికారులు నారాయణరెడ్డి, రామచంద్ర రెడ్డి సమక్షంలో శు క్రవారం సాయంత్రం పుట్టపర్తి ఎయిర్పోర్ట్ వద్దనున్న జిల్లా సంఘం కార్యాలయంలో పుట్టపర్తి తాలుకా నూతన సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం ద్వారా పుట్టపర్తి లో పనిచేస్తున్న వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు సభ్యత్వం పొంది ఎన్నిక ప్రక్రియలో పాల్గొని నామినేషన్ల పత్రాలను అందజేశారు. మొత్తం 19మందితో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. నూతన కార్యవర్గ వివరాలు ఇలా ఉన్నాయి. పుట్టపర్తి తాలూకా అధ్యక్షునిగా రెవెన్యూ శాఖకు చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి (బుక్కపట్నం )ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహాధ్యక్షులుగా ఐ అండ్ పిఆర్ శాఖకు చెందిన ఏపీ ఆర్ ఓ శ్రీ వై. ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బి.వి. రమణ వైద్య ఆరోగ్య శాఖ ( పుట్ట పర్తి) %తీవఝతీఝతీ% గా నిరంజన్ రెడ్డి ఉపాధ్యక్షులు గా చంద్ర కళ, నరసింహులు, చంద్ర నాయక్, ప్రభాకర్, సోమశేఖర రెడ్డి, మల్లికార్జున, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జయపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా గోపా ల్ రెడ్డి, చంద్ర, ప్రసన్న కుమార్, సూర్య నారాయణ తదితరులు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరిగినట్లు ధ్రువీకరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి నూతన కార్యవర్గం సభ్యులకు ఎన్నికైన పత్రాలను నూతన కార్యవర్గ సభ్యులకు అందజేసి తాలుకా సంఘాన్ని ప్రకటించి సభ్యులందరినీ ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఆనంతరం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వేరు వేరుగా మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కరించే దిశగా పనిచేస్తామని, ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తూ సంఘ అభివృద్ధి కోసం తమ వంతుగా పాటుపడుతూ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని ముక్తకంఠంతో తెలిపారు.



## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేద్దాం



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆశ్రమంలో త్వరలో ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని ప్రము ఖ కంటి వైద్యులు బొగ్గు సురేష్ పేర్కొ న్నారు. శు క్రవారం శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్ర యాన్ని ప్రముఖ కంటి వైద్యులు బొగ్గు సురేష్ సందర్శించారు. వృద్ధా శ్రమంలోని వృద్ధుల యోగక్షేమలు ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతితో మాట్లాడి తెలుసుకు న్నారు. ఈ సంద ర్భంగా వృద్ధులను బొగ్గు సురేష్ ఎంతో ఆప్యాయంగా పలకరిం చారు. కొందరు వృద్ధు లు తమ అనారోగ్య వివరాలను డాక్టర్ బొగ్గు సురేష్ కు వివరించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్ని రకాల జబ్బులకు ఉచితంగా మందులు పంపిణీ పంపిణీ చేస్తానని డాక్టర్ బగు సురేష్ వృద్ధులకు తెలిపారు. అలాగే చాలామంది వృద్ధులు కంటి సమస్యతో బాధపడుతున్నారని వారికి త్వరలోనే కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి ఆపరే షన్లు చేయించి, మందులు పంపిణీ చేస్తానని ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆశ్రమ నిర్వహ కురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ ప్రముఖ కంటి వైద్య నిపుణులు బొగ్గు సురేష్ వృద్ధులకు తమ సేవా భావంతో ఉచితంగా ఆశ్రమంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వృద్ధాశ్రమ తరపున బొగ్గు సురేష్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎన్జీవో కాలనీ నందు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, జెసిఎస్ పట్టణ ఇంచార్జ్ ఆవుల వెంకటనా రాయణ రెడ్డి నూత నంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమములో కదిరి శాసనస భ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## 10న ఒడిసి,అమడుగూరులో జనసేన పార్టీ కార్యాలయాలు ప్రారంభం

**– జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడీసీ మండలం, ఆమడగురు మండల జనసేన పార్టీ కార్యాలయాలను ఈనెల 10వ తేదీన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, 14 నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు. పుట్టపర్తి టిడిపి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కూడా పాల్గొంటారని, ఎంతో అట్టహాసంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పత్తి చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవంకు విరాళాల సేకరణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞన్ పాఠశాల విద్యార్థులు సాయుధ దళాల పతాక దినోత్సవం కోసం శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరుణకర్ బాబు, ఎంపీ శ్రీనివాసులు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి. లావణ్యరామ్‌లు కూడా తమ వంత విరాళాలు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కగా పాల్గొని విరాళాలను



సేకరించడం జరిగింది. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సాయుధ దళాల పతాక దినోత్సవము గురించి వివరించి విరాళాలను వారి నుండి తమ వంతు విరాళాలను సేకరించారు. తల్లి దండ్రులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.



## సిసి రోడ్లు ప్రారంభించిన మండల కన్వీనర్

తనకల్లు, మేజర్ న్యూస్ :

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే పి వి సిద్ధారెడ్డి దృష్టికి స్థానిక నాయకులు రామ్ దేశాయ్ తీసుకుగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి రూ. 5 లక్షలతో మం డల పరిధిలోని పరాకవాండ్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణము కోసం శుక్రవారం వైకాపా మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపుగా 95% రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయ కులు బిఎస్ తబ్రోజ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ అవగాహన కార్యక్రమం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి తహసిల్దార్ కార్యాలయంలో శు క్రవారం ఎలక్ట్రానిక్ ఓటిం గ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ అలెగ్జాండర్, మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ ఈ.వి.ఎం లా పనితీరుపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ అనంతపుర%శీ% జిల్లా అధ్యక్షులు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈవీఎం ల ద్వారా ఓటు హక్కు వినిగించుకుం టున్న ప్రజలు ఓటును ఎలా వేయాలో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం సహాయపడుతుం దని తెలియజేశారు. ఈ ఎలక్ట్రానిక్ ఓటింగ్ అవగాహన కార్యక్ర మం ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ నాగేంద్ర, ఎన్నికల అధికారులు, ఆల్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతకు 20 లక్షల ఉద్యోగాలు చంద్రబాబు భరోసా

తాడిపత్రి మేజర్ న్యూస్:

తాడపత్రి పట్టణంలోని 13వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు వార్డులో పర్యటిస్తూ ప్రజా సమస్యల అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే బాబు రావాలని వివరించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం కింద ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు అందిస్తారు అని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితం అని మేనిఫెస్టోను ప్రజల వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపి దేవరపల్లిలో గుర్తు తెలియని శవం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సిరివరం గ్రామ పంచాయితీ, గోపిందేవరపల్లి గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని శవం లభ్యమైనట్టు ఎస్ఐ గోపి తెలిపారు.శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలో దుర్వాసన రావడంను గమనించిన స్థానికులు శవంను కనుగొని పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించా రు. అక్కడ ఉన్న శవం 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల పురుషుడని,ముస్లిం మతంకు చెందిన వాడని,బ్రౌన్ కలర్ షర్టు,5.4 అడుగుల ఎత్తు,నలుపు రంగు ఆకారంలో వున్నారని గుర్తించామన్నారు.కేసు నమోదు చేసుకుని శవంను పోస్టుమార్టం కు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కదిరి, మేజర్ న్యూస్ :: పట్టణంలోని జోకు పాలెం పాఠశాల నందు శుక్రవారం విద్యార్థులకు చేతుల పరిశుభ్రత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కోఆర్డి నేటర్ చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి భోజనం చేసే ముందు తప్పక చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని సూచిం చారు. అలాగే మట్టి ఇతర వాడిని తాగిన సమయంలో సైతం చేతులను శుభ్రం చేసుకోవాల న్నారు. హ్యాండ్ వాష్ చేసుకోకుండా ఆహారం తినడం వల్ల జబ్బుల బారిన పడే అవకాశం ఎక్కువ ఉందని ప్రతి విద్యార్థి దీనిని గమనిం చాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు మహిళా పోలీసులు ఆశ ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## విశాల ఫెర్రర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆర్డిటి ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి సంపత్ , కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి, నారాయణస్వామి మాదిగ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా విశాల ఫెర్రర్ అందిస్తున్న సేవలను కొనియాడారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సి లర్ ,టిడిపి నాయకు లు తాత శ్రీనివాసులు జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని చౌక్ లో జువెలర్స్ షాపుల యజమా నులు ఘనం గా నిర్వ హించారు. సందర్భంగా మాజీ కౌన్సిలర్ తాత శ్రీనివాసులకు పూలమాల లు వేసి, దృశ్యాలువులతో సన్మానించి, పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో పాల్గొ న్న బంగారు దుకా ణాలు యజమా నులు, సిబ్బంది తాత శ్రీనివాసులకు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. కౌన్సిలర్ గా ఉన్నయం సమయం తో పాటు ప్రస్తుతం టిడిపి నాయకులుగా అనేక సేవా కార్యక్రమా లును ఆయన కొనసా గిస్తున్నారు. ప్రజలకు సహాయ సహకారాలు అందించడంతోపాటు ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం ఇతర అవసరాలకు తీర్చి వారి మన్నలను సైతం అందుకొ న్నారు. ఆయన మరింత కాలం ప్రజలకు సేవ చేయ డంతో పాటు ఆరోగ్య వంతులుగా సుఖ సంతోషాలతో జీవితా న్ని గడపాలని పలువు రు ఆకాంక్షించారు. కార్యక్రమంలో శేఖర్ జువెలర్స్ శేఖర్ ఆచారి, శివా చారి, చంద్రమోహన్ చారి, నరసింహచారి , ఇస్మా యిల్, అరుణా చారి, రాజశేఖర్ ఆచారి, ఎస్.వి. రమణాచారి, లక్ష్మీనారాయణ, బలి జ సంఘం నాయకులు ఆదినా రాయణ , అంజి, జేకే టైలర్ జాఫ ర్, మస్తాన్, రమణ నాయక్, ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడకండి రానున్నది మన ప్రభుత్వమే

## - చంద్రబాబు దృష్టికి జిల్లేడు బండ ముంపు సమస్య

## - ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండలంలోని జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా ఉపాధి, సాగు భూము లు కోల్పోతున్న రైతులందరికీ రానున్న తెలుగుదేశం ప్రభు త్వంలో న్యాయం చేస్తామని, ముంపు బాధితుల సమస్యను టిడిపి అధ్యక్షులు చంద్రబాబు దృష్టికి తెచ్చామని ఆయన సానుకూలంగా స్పందించారని శుక్ర వారం మండల పరిధి లోని ముంపు బాధిత గ్రామాలైన పొడ రాళ్లపల్లి, మంగళ మడక గ్రామాల్లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్ర మంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఏటువంటి కార్యక్రమాల కైనా భూసేకరణ చేపట్టా లన్న సంబంధిత భూముల యజమా నుల సమ్మతి అవస రమని, భూములు కోల్పోతున్న బాధితులకు వారి ఉపాధికి, వారికి అందించే నష్టపరిహారం వారికి న్యాయం జరిగేలా అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లేడు బండ నిర్మాణం కారణంగా ఎంత భూమి సేకరిస్తు న్న వివరాలు, ఏ రైతు ఎంత భూమి కోల్పోతున్న వివరాలు, వారికి అందిస్తున్న పరిహారం వివరాలు ప్రకటించక, ప్రజా సదస్సులు నిర్వహించగా ఏకపక్షంగా నిర్మాణ పనులు చేపట్టడం దారుణమ న్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు వారి ఆమోదయోగ్యమైన పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమ వివరాలు, ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రకటించిన హామీలను వివరించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి రమేష్ బాబు, ముదిగుబ్బ పట్టణ ఇన్చార్జ్ మనోహర్, తుమ్మల సూరి, ఆనందు, పీరా, సూర్య శేఖర రాజు, రంగనాయకులు, కరుణాకర్, జనసేన మండల ఇన్చార్జ్ చంద్ర జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామను చంపిన కేసులో అల్లుడి అరెస్టు

## - పొలం పనులు కూడా చేసుకోవడం చేతకాదని మందలించినందుకే హత్య

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : తాడిపత్రి మండలం కోమలి గ్రామ పొలాల్లో ఈనెల 6 వ తేదీన జరిగిన హత్య కేసులో అదే గ్రామానికి చెందిన మూగిరెడ్డి వీరరాఘవ రెడ్డి అలియాస్ శేఖర్ ను అరెస్టు చేశామని తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లక్ష్మికాం తరెడ్డి తెలిపారు. శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి( వయస్సు 68 సం.లు ) తనకున్న ముగ్గురు సంతానంలో రెండవ సంతానమైన రాజేశ్వరిని కోమలికి చెందిన మూగిరెడ్డి వీరరాఘవ రెడ్డి అలియాస్ శేఖర్ కు 22 సంవత్సరాల కిందట ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. తన అల్లుడు సరిగా పొలం పనులు చూసుకునేవాడు కాకపోవడంతో మామ సుంకిరెడ్డి తరుచూ కోమలికి వెళ్లి సేద్యం పనులు చేయించేవాడు. ఇదే క్రమంలో ఈనెల 6 వ తేదీన సుంకిరెడ్డి కోమలిలోని అల్లుడి పొలాల సేద్యపు పనులు కోసం వెళ్లాడు. ఆసందర్భంగా మామ తన అల్లుడైన మూగిరెడ్డి వీరరాఘవ రెడ్డి ఏ శేఖర్ ను పొలం పనులు చేయించడం చేతకాదా అని మందలించాడు. ఇందుకు కోపగించుకున్న అల్లుడు మామను కొడవలితో విచక్షణారహితంగా నరికి చంపాడు. తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య ఆదేశాల మేరకు ఈ హత్య కేసులో నిందితుడైన మూగిరెడ్డి వీరరాఘవ రెడ్డి అలియాస్ శేఖర్ ను ఈరోజు అరెస్టు చేశామన్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.



# వినియోగదారుల హక్కులు - చట్టాలపై అవగాహన

## - విద్యార్థి దశ నుంచే అలవర్చు కోవాలి

## - బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్

**కదిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులు- చట్టాలపై అవగాహన ఉండాలని కదిరి ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ తెలియజే శారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి లోని పట్టణంలోని బ్లూ మూన్ కళాశాల లో సత్యసాయి కన్స్యూమర్ అవేర్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల అధినేత ఎం. శివశంకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ వస్తువుల నాణ్యత ఇతర వివరాలు తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందన్నారు. విద్యార్థులు గ్రామా లలో చట్టాలపై అవ గాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు.సమాజంలో వినియోగ దారులు మోసపోకుం డా చైతన్య పరచవ లసిన అవసరం ఉందని తెలియజే శారు. విద్యార్థులు ఆన్లైన్ కొనుగోలు వస్తువులపై అప్రమ త్తంగా ఉండి మోసం జరిగినట్లయితే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం వినియోగదారుల హక్కులు- చట్టాలు, బాధ్యతల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య సురేష్ కుమార్, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర, బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మొదటి ఓటు బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు

## - జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెం డ్యాల శ్రీలత శుక్రవారం యువతతో మమేకమై జనసేన పార్టీ ఆధ్వర్యంలో నా మొదటిఓటు జనసేనకే అనే కార్యక్రమం ద్వారా వారికి ఓటు ప్రాధాన్య తను తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన అత్యంత ముఖ్యమైన వాటిలో ఓటుహక్కు ప్రధాన మైనదని మన భవిష్యత్తుతో పాటు మన రాష్ట్రం దేశం అభివృద్ధి చెందాలంటే మనం వేసే ఓటు పైన మనం ఎన్నుకోబడే నాయకుడి మీద ఆధారపడి ఉంటుందని కనుక 18 సంవత్సారాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు కి అప్లై చేసుకొని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో మీ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో సంవత్సరం సంవత్సరానికి డిగ్రీలు,పీ.జీ లు పూర్తిచేసుకున్న యువత లక్షల్లో బయటకి వస్తున్నారు కానీ మన రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతతో రాష్ట్రలో ఉద్యోగ అవకాశాల కల్పన లేక , అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి నిరుద్యోగులకు ఆశ చూపించి ఆదికారంలోకి వచ్చిన నాటినుండి జాబ్ క్యాలెండర్ ను గాలికి వదిలేశారన్నారు. 5 సంవత్స రాలు కాలయాపన చేసి నిరుద్యోగులు రాష్ట్ర వదిలి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లేలా ఈ జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. అలాగే ఇక్కడ నూతన ఉత్తేజంతో ఉన్న యువత మీ మొదటి ఓటు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి వేయాలని ఆయన ఎటువంటి అవినీతిని గానీ అక్రమాలను గానీ సహించడని పైగా పవన్ కళ్యాణ్కి రాయలసీమపై ముఖ్యంగా మన అనంతపురం జిల్లాపై ఆయనకు ప్రత్యేక మైన అభిమానం ఉందని మన ప్రాంతంలో వలసలను, నిరుద్యోగాన్ని తగ్గించేందుకు ప్రతేక చెరవ తీసుకుంటామని తెలియజేస్తు మీ మొదటి ఓటు తప్పకుండా జనసేన కు వేయాలని యువతను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘువీరా రావాలి.. రఘువీరా కావాలి

## -ద్విచక్ర వాహనాలలో తరలివచ్చిన కళ్యాణదుర్గం వాసులు



మడకశిర మేజర్ న్యూస్ : మేధావుల మౌనం దేశానికి పెను ప్రమాదకరం అన్న భావనతో రఘువీరా ను తిరిగి కళ్యాణదుర్గం బరిలో వుండాలని నియోజకవర్గం లో గెలిపించుకుంటామన్న సంకల్ప దీక్షతో రఘువీరా రావాలి...కావాలి అని ఆలపిస్తూ వేలాది అభిమానులు కళ్యాణదుర్గం నుండి నీలకంఠాపురం వరకు ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలిగా తరలివచ్చారు. ప్రస్తుతం రాజకీయాల్లో చోటు చేసుకుంటన్న వినుత్న , విపత్కర పరిణామల నేపత్యంలో రాజకీయ నేతలను చిత్కరించు కుంటున్న తరుణంలో వినూత్నంగా విజ్ఞత గల రాజకీయ మేధావి రాజకీయాలకు దూరంగా ఉన్న రఘువీరాను , అతని సేవలను తాము ఉపయోగించుకోవాలనే భావనతో కళ్యాణ దుర్గం కాంగ్రెస్ అభిమానుల కదం తొక్కి శుక్రవారం కదలి రావడం చూస్తే రఘువీరుని ఆవశ్యకత ఎంతఉంది అన్నది వారిరాకతో వ్యక్తం అయింది. 2009 సంవత్సరానికి ముందు కళ్యాణదుర్గం పరిస్థితి , తదనంతరం రూపురేఖలు మారిన స్థితిగతులను అక్కడి ప్రజలు నెమరు వేసుకొని తిరిగి ఆ నేత కోసం వెంటపడడం చూస్తుంటే రఘువీరుని సామర్థ్యం తేట తెల్లమ వుతుంది .. రఘవీరా ప్రాతినిధ్యం వహించిన కాలంలో కళ్యాణదుర్గం కు రింగ్ రోడ్ నిర్మాణం చేయడమే కాకుండా శాశ్వత నీటి ఎద్దడి నివారణ నిమిత్తం శ్రీ రామ్ రెడ్డి త్రాగునీటి పథకం ఏర్పాటు చేసి అక్కడి ప్రజలదాహం తీర్చి అపర భగీరథుడు అయ్యారు. పిల్లల చదువు కోసం అనేక విద్యాలయాలు ఏర్పాటు చేయడం , నియోజకవర్గ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ తీసు కొని వచ్చి కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు . అనేక అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చెరువ చేసి అక్కడి వాసుల మదిని చూరగొని ఏ ఒక్క వ్యక్తిని కూడా కటువుగా మాట్లాడని, మృదుస్వభావి అయిన రఘువీరాను కళ్యాణదుర్గంలో తిరిగి రాజకీయ ప్రస్తానం మొదలెట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటూ ఉండడం విశేషం. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తెరిచిన పుస్తకంలా సామాన్యుడిని సైతం భుజం తట్టి పలకరించే నేత కోసం ఎదురుచూస్తున్న ప్రజలు మాకు సరైనోడు రఘువీరా అని భావించి . సొంత ఖర్చులతో స్వాభిమానంతో తమకు తాముగా నీలకంఠాపురం కు తరలివచ్చి కోరుకోవడం గమనార్హం. అయితే రఘువీరా వచ్చిన వారిని ఆప్యాయతతో పలకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయాలని పట్టుబట్టారు. అయితే రఘువీరా నుండి ఎంతసేపైన పెదవి దాటి సమాధనం రాకపోవడం తో కళ్యాణదుర్గం నుండి వచ్చిన నేతలు ,కార్యకర్తలు పట్టుబట్టి ఇంటి ముందే బేటాయించి మీరు రావాలి .. మీరు పోటీ చేయాలి మాట ఇస్తే తప్ప తాము కదలబోమని , ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రమా మి రెండు గంటల పైగా భీష్మించి కూర్చున్నారు. అనంతరం రఘువీరా స్పందిస్తూ ఎన్నికలు రావడానికి సమయం ఉందని ఈ విషయం తరువాత చర్చిద్దాం అంటూ సమాధానం దాటవేశారు. తమ నేత నుండి తీపి కబురు అందుకుంటామని ఆశించి వచ్చిన అభిమానులకు చేదు అనుభవం ఎదురవ్వడంతో నిరాశ నిస్పృహల నడుమ ఉస్సురు మంటూ వెనుతిరిగిన వైనం అగుపించింది.



# పీఎం విశ్వకర్మ యోజనకు దరఖాస్తు చేసుకోండి

అగళి మేజర్ న్యూస్: మండలంలో చేతి వృత్తులు పనులు వారు చెప్పులు కుట్టేవారు, క్షురకులు, టైలర్లు, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, స్వర్ణకారులు,బుట్ట చాప చీపురు నేసేవారు, బట్టలు ఉతికే రజకులు తదితర 18 రకాల చేతివృత్తులు కలిగిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన పిఎం విశ్వకర్మ యోజన స్కీంకు ఆసక్తి కలిగిన వారు ఇంటర్నెట్ సెంటర్ కు వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఈ పథకంలో ప్రతి లబ్ధిదారుడికి 5 నుంచి 15 రోజులపాటు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయములో రోజుకు రూ.500 రూపాయలు స్టైఫండ్ ఇవ్వబడునని ఇది కాకుండా టూల్ కిట్ కొనుగోలు చేయడానికి ప్రోత్సాహకంగా రూ.15000 గ్రాంట్ అందిస్తారన్నారు. మొదటిసారి రూ.1,00,000 లోన్ ఇస్తారని 18 నెలల్లోనే ఈ మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత 2వ విడతలో రూ.2 లక్షలు 30 నెలల్లో రికవరీ చేయాలని,సంవత్సరానికి తక్కువ వడ్డీ కే అంటే 5శాతం వడ్డీ రేటు తో రుణాలు పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని చేతివృత్తులు కలిగిన వారు సద్విని యోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ సూచించారు.



# ఎస్.రవూఫ్ సంతాప సభ ఏర్పాటు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** స్వర్గీయ ఎస్ రావూఫ్ సంతాప సభను పాత్రికేయులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెనుకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు కె రామకృష్ణ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పెనుకొండ మాజీ శాసనసభ్యులు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సీనియర్ పాత్రికేయులు శివ ప్రసాద్, ప్రకాష్ గౌడ, కిరణ్ స్వామి, నారాయణ, అరుణ్, ఆదినారాయణ, హరి, నరేష్, భాను, పాన్ భాష, బాబావాలి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమృత యాదవ్, బిజెపి సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎనుముల రామకృష్ణ, సిపిఐ పెనుకొండ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి హరి, గంగాధర నాయుడు, పెనుకొండ మాజీ సర్పంచ్ కే శ్రీనివాసులు, పెనుకొండ మండల్ వైఎస్ఆర్సిపి కన్వీనర్ జయ ప్రకాష్, నారాయణ రెడ్డి(నాగులూరుబాబు), పెనుకొండ ఎంపిపి గీతా రామ్మోహన్ రెడ్డి, సమత స్వచ్ఛంద సంస్థ ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి



వెంకటరాముడు, మాజీ ఎంపిటిసి జయరామ్ యాదవ్, హెచ్ఆర్సి ప్రతినిధులు షమీముల్లా, ఆదిశేషయ్య, ముత్యాలమ్మ సిరాజుద్దీన, పెనుకొండ దళిత సంఘ నాయకులు టి రామాంజనేయులు, కోనాపురం పెద్దన్న, డివిఎంసి సభ్యులు, ఎంఎన్ మూర్తి, ఆల్ కౌసర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు హమ్మద్ హుస్సేన్, పెనుకొండ ఫ్రంట్ మీడియా అండ్ ఎలక్ట్రాన్ మీడియా, ఎస్ రావూఫ్ ఘనంగా నివాళు లర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం అందించారు.

# చేనేత కార్మికులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతినగర్లో ఇలియాజ్ అనే చేనేత కార్మికులపై వైఎస్ఆర్సిపి నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి తగిన న్యాయం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇలియాజును సిపిఐ నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత కార్మికులు బడుగు బలహీన వర్గాలపై దాడులు అధికంగా అయ్యాయని, ఇకనుంచి చూస్తూ ఊరుకునేది లేదని చట్టపరంగా చేనేత కార్మికులకు న్యాయం జరిగేంత వరకు తాము అండగా ఉంటామని తెలిపారు. కరోనా సమయంలో గాని తుఫాన్ సమయంలో గానీ చేనేత కార్మికుడు ఎంతగానో నష్టపోతున్నాడని, జీవించడం అతి కష్టమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులు పెత్తనం చేస్తూ దాడులు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. శాంతినగర్ లోని పెట్టుబడిదారులు తేజ, బాలకృష్ణపై పోలీసులు వెంటనే అరెస్టు చేసి, బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి వై. రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ, పోలా లక్ష్మీనారాయణ, ప్రసాద్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

# రంగనాయకుల స్వామి ఆలయ కమిటీ ఎంపిక



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో రంగనాయక స్వామి నూతన కమిటీని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కమిటీలో ఆర్ రంగారెడ్డిని చైర్మన్గా నియమించారు. మిగిలిన ఏడుగురు సభ్యులు మంద ఓబులమ్మ, నాగరత్నమ్మ ,బెస్త రామంజి, వెంకటేష్ తదితరులను నూతన కమిటీల సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నరేంద్ర, జడ్పిటిసి నాగార్జున, రమేష్, మంద ఓబులేష్, రామకృష్ణారెడ్డి, నారాయణస్వామి, ఎరుకుల నాగభూషణ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రెస్ క్లబ్

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ధర్మవరం, మేజర్ న్యూస్ :** ధర్మవరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది . స్థానిక ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది.నూతన గౌరవాధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శిగా మురళి గౌడ్ కోశాధికారిగా పతకమూరి నాగభూషణం, ఉపాధ్యక్షులు:పీఎం ప్రసాద్, పామాల నాగేంద్ర, రాంప్రసాద్, సంద్రా రమేష్, గజ్జల రాజా, సహాయ కార్యదర్శులుగా, టి. రమేష్ ,మహేశ్వర్ రెడ్డి, మజ్జిగ భాస్కర్, ప్రతాప్ రెడ్డి,భాను ప్రసాద్( స్వామి),గంటపార నాగరాజు ,ఖాదర్ భాష,కార్యవర్గ సభ్యులుగా జయరామిరెడ్డి ,శ్రావణ్ కుమార్,గ్రందే శ్రీనివాసులు,శివా నాయక్ , జ్వాలాప్రసాద్ రెడ్డి,గోల్డ్ ప్రసాద్, గణేష్, ఆర్ .రమణ ఆర్.రామకృష్ణ,సుంకర మహేష్ లీగల్ అడ్వైజర్ భాస్కర్ గౌడ్ ,గౌరవ సలహాదారులుగా బావిశెట్టి , జీవి. నారాయణ,దేగల రవి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జానపాటి మోహన పలువురు అభినందించారు. మున్ముందు కూడా ప్రెస్ క్లబ్ ను మరింత చేయాలని పలువురు కోరారు. ధర్మవరంలో ధర్మవరం ప్రెస్ క్లబ్ కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వనభోజనాలకు తరలిరండి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి బలిజ సోదరులందరూ ఈనెల 10వ తారీఖున గుత్తి పట్టణంలో నిర్వహించే కార్తీక వనభోజనాలు కార్యక్రమానికి తరలిరావాలని పామిడి పట్టణమునందు సురేష్ కిరాణా దుకాణం దగ్గర ఆహ్వాన పత్రికలు అందించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు వంశస్థులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అందరికంటే ఎక్కువ ఉన్న జనాభా మనమే కానీ మనమే ఒకరిలో ఒకరు సరిగా లేనందున ప్రతి ఒక్కరూ సంఘాలు పెట్టుకుని అభివృద్ధి చెందుతుంటే మనం మాత్రం ఐక్యంగా లేకుండా ఉన్నందున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తప్పకుండా వచ్చి దిగ్విజయం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సోదరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న

# రేషన్ బియ్యం పట్టివేత, కేసు నమోదు



**తాడిమర్రి,మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా %ూ్రా% గారి ఉత్తర్వుల మేరకు, ధర్మవరం %ాణూూ% గారి పర్యవేక్షణ లో ముదిగుబ్బ %జ×% గారి అధ్వర్యంలో తాడిమర్రి మండలం, ఏక పాదం పల్లి గ్రామ అర్చ్ వద్ద వాహన తనిఖీ నందు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనం పట్టుకోవడమయినది, వాహనం నందు 50 సంచులలో, ఒక సంచిలో 50 కేజీలు ఉండి, మెత్తం 2500 కేజీల బియ్యం మరియు బొలెరో వాహనం సీజ్ చేస్తూ ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి పై కేసు నమోదు చేయడమైనది. ఇందులో %ూ×% నాగస్వామీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.